# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 25, ఏప్రిల్ 2026 | 16 పేజీలు






## నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాప

శంకుస్థాపన చేసిన డీజీపీ శివధర్ రెడ్డి, విప్ ఆది శ్రీనివాస్

2వ పేజీలో...

# డంపింగ్ యార్డ్ హఠావో.. హుజురాబాద్ బచావో





**కాంగ్రెస్ నేతల్లారా కబర్దార్.. కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కళ్లు లేవు.. చెవులు లేవు.. ప్రజల ప్రాణాలపై మానవీయ కోణం లేదు.. ఇది కాంగ్రెస్ తీరు..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రజలు పలు రకాల సమస్యలతో వారి జీవితాలు సతమతమవుతుంటే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీలోని ప్రజలు కొంతకాలంగా ప్రాణభయంతో జీవిస్తున్నారని, నిద్రలులేని రాత్రులు గడుపుతున్నారని, మన బువ్వ, మన నీరు.. మనం తిని, త్రాగే పరిస్థితులు లేవని కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల లక్షలాది ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నదని, తక్షణమే డంపింగ్ యార్డు హఠావో.. హుజురాబాద్ బచావో.. నినాదంతో కాంగ్రెస్ సర్కారు మెడలు వంచి డంపింగ్ యార్డు ఏర్పాటు జివో రద్దును

2 లో..



2వ పేజీలో...

## జనగణన-2027 ప్రక్రియ విజయవంతంగా నిర్వహించాలి

**కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**కోరుట్ల, ప్రభాత వార్త**

రాబోయే జనగణన-2027 కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఎంపికైన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

## అభివృద్ధికి నోచుకోని గ్రామాలు

**అంతర్మదనంలో నూతన సర్పంచులు**

**గ్రామాలకు నిధులు వచ్చిన ఫలితం లేని వైనం**

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త**

జగిత్యాల మండలం రూరల్ గ్రామపంచాయతీల్లో నూతన పాలకవర్గాలు కొలువుదీరి నాలుగు నెలలు గడుస్తున్నా,

2 లో..










# డంపింగ్ యార్డు హఠావో.. హుజురాబాద్ బచావో..

మొదటి పేజీ తరువాయి..

ముఖ్యమంత్రి చేత.. ఆయన నోట చెప్పించాలని నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి ప్రజా ఆందోళన సభలో భాగంగా హుజురాబాద్ చేరుకున్న బిజెపి నేత బండి సంజయ్ అశేశంగా తరలివచ్చిన బిజెపి అఖిలపక్ష సంఘాల నేతలతో కలిసి ఆయన నిరాహారదీక్ష వేదికపై కూర్చున్నారు. ఆయనతో పాటు జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, స్థానిక బిజెపి నేతలతో కలిసి ఆయన డంపింగ్ యార్డు నిర్మాణానికి వ్యతిరేకంగా రాష్ట్ర సర్కారుపై ఆయన నిప్పులు చెరిగారు.

హుజురాబాద్ మున్సిపాలిటీ అన్న విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలుసా..? ఆయనకు నివేదికలు ఇచ్చిన నాయకులు ఎవరు..? అధికారులు ఎవరు..? ప్రజల ప్రాణాలు ముఖ్యమా..? నాలుగు జిల్లాల చెత్త చెదారం, జంతువులు కలేబరాలను తీసుకువచ్చి ఈ ప్రాంత ప్రజలను సమాధి చేస్తారా..? కబర్దార్ కాంగ్రెస్ నేతల్లారా తక్షణమే వాస్తవిక స్థితిగతులను ఈ ప్రాంత ప్రజల మనోభావాలను స్థానిక కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వానికి వివరించండి. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను జన సాంద్రత లేని సుదూర ప్రాంతానికి తరలించండి అంటూ బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలు నిర్లక్ష్యం చేస్తే.. మీ ఇండ్ల ముందు చెత్తకుప్పలు, కుళ్లిపోయిన జంతువుల కలేబరాలను మీవాకిళ్లలో వేస్తాం.. అడుగడుగున రోడ్లపై మీరు తిరగకుండా అడ్డుకుంటాం అంటూ బండి సంజయ్ హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌ను ఎస్సి, ఎస్టి, బిసి కమీషన్లను కలిసి నివేదికలు ఇస్తామన్నారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ సమీపంలో ఎస్సి, ఎస్టి, బిసిలు అధిక సంఖ్యలో ఉన్నారు కాబట్టే వారి ప్రాణాలను హరించడానికి సర్కార్ కుట్రలు పొందుతున్నారని బండి సంజయ్ తీవ్రంగా ఆరోపించారు. అవసరమనుకుంటే న్యాయ పొరాటినికి సిద్ధమవుతున్నామని భారతీయ జనతా పార్టీ రాజకీయాలకు అతీతంగా చేస్తున్న ఈ న్యాయపొరాటానికి సబ్బండ వర్గాల ప్రజలు కదలిరావాలని బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. గత నెల 15రోజులుగా ఈ ప్రాంత ప్రజలు మండుతున్న ఎండల్లో నిరాహారదీక్షలు చేస్తున్న రాష్ట్ర సర్కార్ నుండి కన్నెత్తి అయిన చూడని నాయకులు రేపు ఏ మొఖం పెట్టుకుని హుజురాబాద్ ప్రజల ముందుకు వస్తారని బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలను నిర్లక్ష్యం చేస్తే.. కాంగ్రెస్ పార్టీ తీవ్ర పరిణామాలను ఎదుర్కొవల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. హుజురాబాద్‌లో వాయుకాలుష్యం, భూ గర్బ జలాల కాలుష్యం రసాయనాల వాసనలతో ప్రజలు, పశుపక్షాదులు అనారోగ్యాలకు గురై ప్రాణాలు పోతాయని మీ ఆస్తులు అమ్మిన మందులు రావాని, మీ ఆస్తులు కొనే నాథుడు కూడా ఉండడని ప్రజలు ఇండ్ల నుండి ఉద్యమంలోకి తరలిరావాలని కేంద్ర మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా ఆందోళన కార్యక్రమానికి బిజెపి పార్టీ కట్టుబడి ఉందన్నారు.



### సిఎం నోట.. డంపింగ్ యార్డు ఏర్పాటు మాటను.. వ్యతిరేకించింది నేనే..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హుజరాబాద్ గ్రామ శివారులో డంపింగ్ యార్టు (వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించిన క్షణాన్నే దాన్ని వ్యతిరేకించిన మొదటి వ్యక్తిని నేనే అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటను విని ప్రజలు నవ్వుకుంటున్నారు. జాతీయ రహదారి పక్కన డంపింగ్ యార్టు ఏర్పాటు చేయడం దుర్మాదర్గమని చుట్టు ప్రక్కలున్న గ్రామాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్‌లో పొరపాటున డంపింగ్ యార్డు ఏర్పాటు అయితే ఇక్కడ యువకులకు ఎవరైన పిల్లను ఇస్తారా..? ఇక్కడి ఆడపిల్లను మరెవరైన చేసుకుపోతారా..? ఈ ప్రాంత ప్రజలు రోగాల భారిన పడి చినిపోతంటే కాంగ్రెస్ నేతలు చూస్తు కాలం గడడుపుతారా..? అంటూ బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వం మండిపడ్డారు. డంపింగ్ యార్డు ప్రజల సహాకారంతో అడ్డుకుని తీరుతాం.. అవసరమనకుంటే జైలుకు అయిన వెళ్తాం.. ప్రజల ప్రాణాలను కాపాడి తీరుతాం అంటూ బండి సంజయ్ శపథం చేసారు. రేపటి నుండి క వైపు ప్రజ పొరాటాలతో పాటు మరో వైపు న్యాయ పొరాటానికి సిద్ధమవుతున్నామని మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయించబోతున్నామని బండి సంజయ్ తేల్చిచెప్పారు. ఇకనైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అరణ్య రోదన అర్దం చేసుకుని కాంగ్రెస్ తో పాటు బిఆర్ఎస్, బిజెపి, అఖిల పక్ష పార్టీలు డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ ఉద్యమాన్ని ఉద్యమాన్ని ఉదృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### సిఎం వెంటనే.. యార్డు ప్రతాపాదన రద్దు చేసుకోవాలి..

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వారి విన్నపాలను పరిగణలోకి తీసుకుని వెనువెంటనే హుజురాబాద్‌లో డంపింగ్ యార్డు ఉప సంహరించుకోవాలని లేనిపక్షంలో బిజెపి అఖిలపక్షాలను కలుపుకుని తడాకా ఏమిటో చేపిస్తామని బండి సంజయ్ హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలను నియోజకవర్గంలో ఎక్కడ రోడ్లపై తిరనివ్వం.. అడుగడుగున అడ్డుఉంటాం.. కాంగ్రెస్ నేతలు ఽకళ్లు తిరుగుకపోతే హుజురాబాద్‌లోని చెత్త కుప్పలను, మృతి చెందిన జంతువుల కళాబేరాలను కాంగ్రెస్ నేతల ఇండ్లను వేస్తామని ఆయన హెచ్చరించారు. ఆ వాసన ఎంత భయంకరంగా ఉంటుందో.. అర్దమయ్యేలా చేస్తాం.. అని బండి సంజయ్‌కుమార్ హుజురాబాద్‌లో ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, సంపెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ర్యాకం శ్రీనివాస్, తూర్పాటి రాజు, కొండాల్ రెడ్డి, బైరెడ్డి వెంకటరమణరెడ్డి, బత్తిని నరేష్, దొంతరవేన రమేష్ యాదవ్, టంగుటూరి రాజ్‌కుమార్, ఆవుల తిరుపతి, ఉడ్గుల

మహేందర్‌లతో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు వందలాది మంది పాల్గొన్నారు.

---

# నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాప శంకుస్థాపన చేసిన డీజీపీ శివధర్ రెడ్డి, విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో అధునాతన హంగులతో నిర్మించనున్న నూతన పోలీస్ స్టేషన్ భవనానికి శుక్రవారం రాష్ట్ర డీజీపీ బీ.శివధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ ఆగర్వాల్, ఎస్పీ మహేష్ బి గీతేలతో కలిసి ఆయన భూమి పూజ నిర్వహించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక హంగులతో, కార్పొరేట్ కార్యాలయాన్ని తలపించేలా ఈ భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడంతో పాటు ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసేందుకు ఈ నూతన భవనం దోహదపడుతుందని డీజీపీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమలు నిర్వహిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం సంతోషకరమని అన్నారు. నియోజకవర్గ పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తున్న ఎమ్మెల్యే కు డీజీపి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పోలీస్ యంత్రాంగానికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని, పోలీస్టేషన్ నిర్మాణం కోసం రూ. 2కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినటువంటి రాజన్న ఆలయం ఉన్నందున రోజు వేలాది భక్తులు వస్తున్న నేపద్యంలో వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్టేషన్ అలాగే మహిళ పోలీస్టేషన్ ఏర్పాటు చేయాలని, అలాగే జగిత్యాల జిల్లాలోని నూతనంగా మండలంగా ఏర్పడిన భీమారం కు నూతన పోలీస్టేషన్ మంజూరు చేయాలని డిజిపి ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరగా స్పందించిన డిజిపి మీరడిగిన విదంగా నూతన పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వాహనదారులు హెల్మెట్ మరియు సిటు బెల్ట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, ఆర్డీవో రాదాభాయి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, మరియు జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

---

# జనగణన-2027 ప్రక్రియ విజయవంతంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతూజనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి కీలకమని, ఖచ్చితమైన గణాంకాలు సేకరించడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పన, అమలు సులభమవుతుందని తెలిపారు. ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణలో భాగంగా ఇంటింటి వివరాల సేకరణ విధానం, డిజిటల్ పద్ధతుల్లో డేటా నమోదు, ప్రజలతో వ్యవహరించే తీరు, గోప్యత పరిరక్షణ వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. అలాగే ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారాలపై మార్గదర్శకాలు అందించారు. జిల్లాలో జనగణన ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని, ప్రతి ఇంటి సమాచారం సరిగ్గా నమోదు చేయాలని అధికారులందరికీ సూచించారు. ప్రజల సహకారం లేకుండా జనగణన సాధ్యం కాదని, అందువల్ల ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, తహసిల్దార్ లు , మరియు శిక్షకులు, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

---

# అభివృద్ధికి నోచుకోని గ్రామాలు

మొదటి పేజీ తరువాయి..




ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు.గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలన్న పట్టుదలతో బాధ్యతలు చేపట్టిన కొత్త సర్పంచులకు ఆదిలోనే ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామ వికాసం కోసం అందుతున్న 15వ ఆర్థిక సంఘం నిధులు,గతంలో జరిగిన పనులకు సంబంధించిన పాత బకాయిల చెల్లింపులకే సరిపోతుండటంతో కొత్త పనులు చేపట్టేందుకు నిధుల కొరత తీవ్రంగా వేధిస్తోంది.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన,నిరంతర నిర్వహణ పనులకు నిధులు అత్యవసరం. అయితే,పంచాయతీ ఖాతాల్లో జమ అవుతున్న నిధులు ఆటోమేటిక్ ప్రక్రియలో పాత బిల్లుల సర్దుబాటుకే వినియోగం అవుతున్నాయి. దీనివల్ల నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు తమ గ్రామాల కోసం రూపొందించుకున్న కొత్త ప్రణాళికలు కాగితాలకే పరిమితమవుతున్నాయి.తాగునీటి పైపులైన్ల మరమ్మతులు,వీధి దీపాల ఏర్పాటు వంటి చిన్న చిన్న పనులకు కూడా నిధులు లేక సర్పంచులు ఇబ్బంది పడుతున్నారు.కొన్ని చోట్ల అత్యవసర పనుల కోసం ప్రజా ప్రతినిధులు తమ సొంత నిధులను వెచ్చించాల్సి వస్తోంది.ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ సవాలుగా మారింది.నిధుల లభ్యత తక్కువగా ఉండటంతో రోజువారీ పనుల నిర్వహణ భారంగా మారుతోంది.ప్రజలు ఎన్నో ఆశలతో మమ్మల్ని గెలిపించారు,కానీ పాత బకాయిల సర్దుబాటు వల్ల కొత్త పనులు మొదలుపెట్టలేకపోతున్నాం అని పలువురు సర్పంచులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.గ్రామ సభల్లో ప్రజలు అడుగుతున్న సమస్యలకు సమాధానం చెప్పలేక,నిధులు లేక పనులు చేయలేక సతమతమవుతున్నామని వారు పేర్కొంటున్నారు.ఈ ఆర్థిక ప్రతిష్టంభన వల్ల గ్రామాల్లో అభివృద్ధి వేగం తగ్గింది.పాత బకాయిల సమస్య ఒక కొలిక్కి వస్తే తప్ప, నూతన పాలకవర్గాలు తమ మార్కు అభివృద్ధిని చూపించే అవకాశం కలగడం లేదు.గ్రామీణ ప్రాంతాల్లో పాలన సజావుగా సాగాలంటే నిధుల లభ్యత పెరగాలని,అప్పుడే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని స్థానికులు ఆశిస్తున్నారు.గ్రామాల్లో నెలకొన్న ఈ ఆర్థిక పరిస్థితులు త్వరగా చక్కబడితేనే అభివృద్ధి పనులు పుంజుకునే అవకాశం ఉంది.




# ఉపాధి పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

కథలాపూర్ ప్రభాతవార్త

ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని ఉపాధి కూలీల సంఖ్య పెంపునకు కృషి చేయాలని. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులకు. సిబ్బందికి సూచించారు. కథలాపూర్ మండలంలో ఉపాధి హామీ కూలీల పెంపు గురించి ఉపాధి హామీ ఎఫ్ ఏ లతో మండల స్థాయి అధికారులు



జిల్లా కలెక్టర్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని. కూలీల శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని ఆయన పేర్కొన్నారు, ఈ సమావేశమునకు కలెక్టర్ తో పాటు డి ఆర్ డి ఓ, ఆర్ డి ఓ , డిప్యూటీ ఈ ఈ పి ఆర్ , తహసిల్దార్ , ఎంపీడీఓ , ఎంపీవో , ఏఈలు పి ఆర్ , ఆర్డబ్ల్యూఎస్ , మిషన్ భగీరథ హౌసింగ్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన బీజేపీ నాయకులు

కోరుట్ల ప్రభాతవార్త

2442026ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం ఆత్మ బలిదానం చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి 5 కోట్ల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి కోరుట్ల పట్టణం లోని బస్టాండ్ సమీపంలో ఆర్టీసీ కార్మికులు తమ హక్కులు, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, మరియు ఇతర సంక్షేమ అంశాల కోసం సమ్మె చేస్తున్న మూడవ రోజు సమ్మెకు సంగీభావం తెలిపిన బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వై. అనూప్ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీ నారాయణ నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గుంటుక సదశివ్,జిల్లా నాయకుడు సుదవేణి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, మాజీ కౌన్సిలర్ పెండం గణేష్, సీనియర్ నాయకుడు గిన్నెల శ్రీకాంత్, మ్యాకల గణేష్, ధమ్మా సంతోష్ నాయకులు పాల్గొన్నారు. ఆర్టీసీ జేఏసీ తలపెట్టిన సమ్మెను



జయప్రదం చేయడానికి కోరుట్ల డిపో ఉద్యోగులందరూ కలిసి జేఏసీ గా ఏర్పడి సమ్మెలో పాల్గొనడం జరిగింది ఇందులో భాగంగా ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, యూనియన్ల పునరుద్ధరణ, పెండింగ్ పిఆర్సీలు.. అలాగే 32 డిమాండ్ల పైన మరియు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆర్టీసీ గురించి పెట్టిన అంశాలను నెరవేర్చమని ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఇట్టి సమ్మె నోటీస్ కు జేఏసీ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలవడం జరిగింది.అట్టి చర్చలు విఫలం కావడంతో సమ్మె చేయడం జరుగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆర్టీసీ జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి ప్రభుత్వం ముందుంచిన డిమాండ్లను పరిష్కరించవలసిందిగా కోరుట్ల డిపో ఆర్టీసీ జేఏసీ కోరడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల డిపో ఉద్యోగులు అందరు కలిసి ఆర్టీసీ జేఏసీగా ఏర్పడి పాల్గొనడం జరిగింది.సమ్మె మూడవ రోజుకు చేరింది ఇట్టి సమ్మెకు సంఘీభావం తెలిపినందుకు ఆర్టీసీ పక్షణ ధన్యవాదాలు తెలిపారు సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ మీ జేఏసీ తలపెట్టిన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు మీ పక్షాన బిజెపి మీ వెన్నంటే ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది సమ్మె సమయంలో కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు శాంతియుతంగా నిరసనలు తెలపాలి కార్మికుల ఐక్యతను మరియు వారి న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది.

# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కథలాపూర్ ప్రభాతవార్త



మండలంలో శుక్రవారం తాండ్రయల్, భూషణ్ రావు పెట్,సిరికొండ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేములవాడ లీలితి ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధుల లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, దళారుల జోక్యం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి రైతులు పూర్తి శాతం లాభం పొందాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి , వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి నాగరాజు. పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య. జీవ్వాజి రవి. ఆయా గ్రామాల సర్పంచు లు, ఏఎంసీ డైరెక్టర్స్, గ్రామా సంఘాల లీడర్స్, వార్డ్ మెంబర్స్, తాసిల్దార్ రమేష్, ఆర్ ఐ రవీందర్, ఏ పి ఎం రాజయ్య ,క్లస్టర్ సీసీ లు , ఏ ఈ ఓ లు, వి డి ఓ లు, పంచాయితీ కార్యదర్శులు , ఎస్ హెచ్ జి మహిళలు,రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌కు నాయి బ్రాహ్మణ సంఘం ఘన సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బిరుదు రాధాకృష్ణను నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శాలువా కప్పి, బొకే అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పట్టణ అభివృద్ధి, కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ముందుకు సాగుతామని చెప్పారు. గతంలో జరగని అభివృద్ధిని ప్రస్తుతం పాలకవర్గ సభ్యుల సహకారంతో సాధించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, కందునూరి సమత కుమార్‌తో పాటు నాయి బ్రాహ్మణ సేవా సంఘం నేతలు వడ్లూరి శ్రీనివాస్, బట్లూరి లక్ష్మీ నారాయణ, రాజశేఖర్, శ్రీకాంత్, రాజు, అరుణ్, శ్రీకర్, కృష్ణ, కిరణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయండి

**డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్కా రామ్ కిషన్ రావు**

రామగిరి ప్రభాతవార్త

తెలంగాణ విద్యారంగం, వర్తమానం, భవిష్యత్తు సవాళ్లు అనే అంశం మీద, ఈనెల 28 న కరీంనగర్ లోని పద్మశాలి భవన్లో జరిగే డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యా సదస్సు ను విజయవంతం చేయాలని డిటిఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మల్కా రామకృష్ణ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సెన్సెస్ ట్రెనింగ్ భోజన విరామ సమయంలో విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని రామగిరి మండల కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. అలాగే రెండవ సమావేశంలో టిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలకు వక్తగా వీక్షణం సంపాదకులు ఎం వేణుగోపాల్ పాల్గొననున్నారు. కాబట్టి ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# పెద్దపల్లిలో ఎస్.ఐ.ఆర్2026 ప్రత్యేక కార్యక్రమం నేడు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులకు సంబంధించిన ఓటర్ల మ్యాపింగ్, అవగాహన కోసం నేడు శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. మున్సిపాలిటీలోని 2, 3, 4, 5, 21 మరియు 23 వార్డులకు చెందిన 35, 36, 37, 38, 39, 40 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ఓటర్ల కోసం ఈ కార్యక్రమాన్ని స్థానిక ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన వివరించారు. 01.07.1987 తర్వాత జన్మించిన ఓటర్లు తప్పనిసరిగా తమ తల్లిదండ్రులు లేదా తాత/నానమ్మలు 2002లో ఎక్కడ ఓటర్లుగా ఉన్నారో ఆ వివరాలను తెలియజేయాలని కోరారు. ఓటర్లు అందించిన వివరాలను బట్టి బి.ఎల్.ఓలు ఆన్‌లైన్‌లో సెర్చ్ చేసి మ్యాపింగ్ చేస్తారని, కావున ఓటర్లందరూ తమ పూర్తి వివరాలను బి.ఎల్.ఓలకు అందజేసి సహకరించాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

# ఓదెలలో పంచగవ్య స్వర్ణ ఇందుప్రసన్న

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో పంచగవ్య స్వర్ణ బిందుప్రసన్న కార్యక్రమం స్థానిక రామాలయంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా గోసేవ విభాగ్ ప్రముఖ్ మల్లేష్ మాట్లాడుతూ దీనివలన శరీరంలో ఉన్న మలినాలు తొలగిపోవడం తో పాటు పిల్లల్లో బుద్ధి మ్యాధ్య మరియు జ్ఞాపకశక్తి పెరుగుతుందని పెద్దపల్లి జిల్లాలో మొట్టమొదటి కార్యక్రమం ఓదెల మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా అభినందించదగిన విషయం అని దాదాపు 150 మంది చిన్నారులకు బిందు ప్రాసం చుక్కలు స్వీకరించడం జరిగింది అని సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, వార్డు సభ్యులు రాజయ్య, స్థానిక నాయకులు ప్రవీణ్, అనిల్, రాజారాం గోసేవక్ నిర్వాహకులు మల్లేష్, ఐలయ్య ,శంకర్, అర్చన ప్రజలు పాల్గొన్నారు

# నాదెండ్ల భాస్కర్ మృతి పట్ల మాజీ ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్ సంతాపం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణం పట్ల మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ జి.రాజేశం గౌడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శాసనసభ్యుడిగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని రాజేశం గౌడ్ కొనియాడారు. భాస్కరరావుతో



ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ప్రతిరోజూ కేబీఆర్ పార్క్‌లో తాము కలుసుకొని పలు అంశాలపై చర్చించుకునే వాళ్లమని, ఇకపై ఆ ప్రదేశాన్ని "భాస్కరరావు స్థలం"గా గుర్తు చేసుకుంటామని భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, అనేక సామాజిక, ప్రజా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని కొనియాడారు. ఈ కష్ట సమయంలో నాదెండ్ల భాస్కరరావు కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రాజేశం గౌడ్‌తో పాటు మాజీ ఎమ్మెల్సీ వివేక్, మాజీ ఎమ్మెల్యేలు అంజనేయులు, సత్యనారాయణ తదితర ప్రముఖులు భాస్కరరావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి

-మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.హరిత



**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** విద్యావంతులైన నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో సంక్షేమ వారోత్సవాలలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి ద్వారా కార్పొరేట్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించి మంచి స్థాయిలో జీతాలు అందిస్తున్నాయని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా నిరుద్యోగ యువతకు పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తద్వారా గ్రామాలలో, పట్టణాలలో ఉపాధి పొందవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం గోడప్రతులను ఆవిష్కరించారు. జిల్లాలో మైనారిటీ గురుకుల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచిన వారిని శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారులు రమాదేవి, అశోక్, సురేష్, నదీమ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలపై హెచ్ఆర్ అధికారిని కలిసిన బీఎంఎస్ నేతలు

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



తెలంగాణ స్టేట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ (బీఎంఎస్) ఎన్టీపీసీ రామగుండం యూనిట్ నాయకులు శుక్రవారం హెచ్ఆర్ ఏజీఎంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. 2019, 2022 సంవత్సరాల ఒప్పందాల్లో ఉన్న సీనియర్ మరియు ఐటీఐ కార్మికుల ప్రమోషన్ పాలసీలను పక్కనపెట్టి, కొత్తగా స్కిల్ కార్మికులను నియమించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 2023లో చేరిన డిపెండెంట్ కార్మికులకు 240 రోజుల పని పూర్తయి మూడు సంవత్సరాలు గడుస్తున్నా అలవెన్సులు ఇవ్వడం లేదని తెలిపారు. అలాగే ఆన్‌లైన్ కాంట్రాక్టర్ల కారణంగా ఈఎస్ఐ లీవులు, ఇతర ప్రయోజనాలు పొందడంలో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాంట్రాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. ఈ అంశాలపై హెచ్ఆర్ ఏజీఎం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ సాగర్ రాజు, భాస్కర్ రెడ్డి, చల్ల సత్యనారాయణ రెడ్డి, కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఖానాపూర్ నూతన మున్సిపల్ చైర్‌పర్సన్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఖానాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అంకం మోనిక శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు కలెక్టర్‌కు పూలమొక్కను అందజేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చైర్‌పర్సన్ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొప్పారపు సత్యవతి, గుమ్ముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# వాస్తవాలనే ప్రచురించాలి.. తప్పుడు వార్తలకు తావులేకుండా మీడియా బాధ్యతగా వ్యవహరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**



మీడియా సంస్థలు ప్రజలకు నిజమైన సమాచారం అందించే బాధ్యతను నెరవేర్చాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, కమిటీ కన్వీనర్ మాదంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ దినపత్రికలు, న్యూస్ చానళ్ల ప్రజలకు వాస్తవాలను స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. 2026-28 సంవత్సరాలకు గాను ప్రభుత్వ ఉత్తర్వులు 252, ఆర్.టి. 103 ప్రకారం అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేసే ప్రక్రియలో కమిటీ సభ్యులు ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అర్హత లేకుండా కొందరు పాత్రికేయులుగా వ్యవహరించడం వల్ల నిజమైన జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రిడిటేషన్ కోసం ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారికే ఎంపిక చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అల్లువెల్లి రమేష్ రెడ్డి, గొల్లపల్లి సిద్ధార్థ, పార్వతి సురేష్ కుమార్, దేగ సత్యనారాయణ, మొహమ్మద్ ఇమాద్ ఉద్దీన్, రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, అయినంపూడి నవీన్ కుమార్, గొల్లన నరేష్, బెక్కం సదానందం, మొదంపురం సంతోష్ పాల్గొన్నారు. అలాగే జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది కొల్లూరి సంపత్ కుమార్, జి. రవితేజ, సునీల్ కుమార్ హాజరయ్యారు.

# ప్రతి ఓటరు ఎస్ఐఆర్ మ్యాపింగ్‌కు సహకరించాలి

తహసీల్దార్ బషీరుద్దీన్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ప్రతి ఓటరు తప్పనిసరిగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) మ్యాపింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరుద్దీన్ కోరారు. ఓటర్ మ్యాపింగ్‌ను పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు పట్టణంలోని శ్రీవాణి జూనియర్ కళాశాల, మండల ప్రాథమిక పాఠశాలలో ఏప్రిల్ 25,27 తేదీలలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కౌంటర్ల వద్ద సంబంధిత బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉండి, ఓటర్ల వివరాలను నమోదు చేసి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేస్తారని పేర్కొన్నారు. 2002 సంవత్సరంలో ఓటు హక్కు కలిగిన వారు తమ పేర్లతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేసుకోవాలని, ఆ సమయంలో ఓటు హక్కు లేని వారు తమ తల్లిదండ్రుల ఓట్లతో మ్యాపింగ్ చేసుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ మండలంలో ఇప్పటివరకు సుమారు 70 శాతం ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పూర్తి అయినట్లు వెల్లడించారు. మిగిలిన ఓటర్లు కూడా ఈ నెలాఖరులోగా తమ మ్యాపింగ్ పూర్తి చేసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకుని, సమగ్ర ఓటరు సమాచార సేకరణలో భాగస్వామ్యం కావాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని మద్దతు ధర

ఏఎంసీ చైర్మన్ వైనాల

**రామగిరి ప్రభాతవార్త** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని కమాన్పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. శుక్రవారం రామగిరి మండలం లోని రత్నాపూర్ ఆదివారం పేట, రాజాపూర్, లద్నాపూర్ ,రామయ్య పల్లె గ్రామాలలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్నికల్లో ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ చేసి దేశ చరిత్రలోనే అత్యంత చారిత్రక నిర్ణయం తీసుకుందని అన్నారు. రైతులు తమ పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చైర్మన్ వైనాల రాజును, వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపు, సర్పంచులు పల్లె ప్రతిమ పివి రావు, ఇల్లందుల సంజీవ్, కన్నూరి రవీందర్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బుద్దార్తి బుచ్చయ్య పటేల్, ఏపిఎం పద్మ, డైరెక్టర్లు సిద్దం మురళికృష్ణ, గుగులోత్ ప్రవీణ్ కుమార్ మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎలువక కొమురయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఖండే పోశం, గ్రామ శాఖ అధ్యక్షుడు ధర్ముల వెంకటేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# పారుపల్లి పోతారం రహదారిలో వాహనదారుల అవస్థలు

ప్రమాదకరంగా మారిన కానుగ చెట్ల పొదలు

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం పారుపల్లి పోతారం రహదారిలో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పారుపల్లి మల్లన్న గుడి నుండి పోతారం వెళ్లే ప్రధాన రహదారిలో కానుగ చెట్లు గుంపులుగా పెరిగి రోడ్డుపైకి విస్తరించాయి. రహదారికి ఇరువైపులా కానుగ చెట్లు గుంపులుగా పెరిగి వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయి. దట్టంగా పెరిగిన ఈ పొదల వల్ల రహదారి ఇరుకుగా మారి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీనివల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మలుపుల వద్ద ఈ చెట్ల పొదలు దట్టంగా పెరగడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణమే ప్రమాదకరంగా మారిన కానుగ చెట్ల పొదలను వెంటనే తొలగించి ప్రయాణానికి ఆటంకం లేకుండా చూడాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరు ఓటర్ మ్యాపింగ్ చేసుకోవాలి

తహసిల్దార్ ధీరజ్ కుమార్

**ఓదెల, ప్రభాత వార్త:** భారత ఎన్నికల సంఘం రూపొందించిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని ఓదెల తహసిల్దార్ ధీరజ్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు అలాగే బిఎల్ఓ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ ఇంటింటికి రెవిజినల్ భాగంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు సరి చేసుకోవాలని గత 2002 సంవత్సరం లో ఓటు హక్కు పొందిన వారంతా మీ తల్లిదండ్రుల వివరాలతో మీ సమీపంలో బి ఎల్ వో ల దగ్గర మ్యాపింగ్ చేయించుకోవాలని 2002 కన్నా ముందు ఓటర్ కార్డు ఉన్నవారు ప్రస్తుతం ఉన్న ఓటర్ వివరాలతో మ్యాపింగ్ చేయించుకోవాలని, మ్యాపింగ్ కోసం 2002 ఇంతకంటే ముందు ఉన్న ఓటర్ కార్డు వివరాలు ఓటు వేసిన ప్రాంతం యొక్క వివరాలు మీ బిఎల్ఓ కు అందజేయాలని ప్రతి ఇంట్లో ఉన్న ఓటర్ల వివరాలు సరిచేసి మ్యాపింగ్ చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు అదేవిధంగా గతంలో కొనుగోలు చేసిన రైతులు సాదాబైనామా కింద 2020లో మీ సేవలో ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న మండల రైతులు 3557లు వీరికి తెలంగాణ ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినారు ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టుకున్న వారికి జిపిఓ ఫోన్ చేసిన వెంటనే వారు వచ్చి నోటీసులు తీసుకోవాలని వారికి ఉన్న అన్ని డాక్యుమెంట్లతో పాటు చుట్టుపక్కల రైతుల వాగ్మూలం ఉండాలని అలాగే ఆర్డీవో డిమాండ్ నోటీసులు జారీ చేస్తారని తర్వాత భూమి వాల్యుయేషన్ చాలన్ కట్టాలని వారికి 13 బీసీలు జారీ చేస్తారని ఒక్క నెలలో ఎలాంటి అబ్జెక్షన్ లేకపోతే భూమి వారి పైన పట్ట జారీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ ధీరజ్ కుమార్ తెలిపారు



# ఆర్టీసీ సంస్థను వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనూప్ రావు

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు. స్థానిక ఆర్టీసీ కార్మికులతో కలిసి వారి సమస్యలపై చర్చిస్తూ, ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనుప్ రావు, పూదరి అరుణ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా, ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన రెండు పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి అమలు చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం వెంటనే స్పందించాలని హెచ్చరించారు. ఇటీవల ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన నాయకులు, ఆయన కుటుంబానికి తక్షణం రూ.1 కోటి ఆర్థిక సాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



అలాగే ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్, గుంటుక సదాశివం, ధోనికెల నవీన్, తోకల సత్యనారాయణ, సుంకే అశోక్, ముక్క నరేష్, బొడ్ల నాగేష్, అరిసె మురళి, అరిగెల రాకేష్, ధర్మపురి వేణు, బొడ్ల ఆనంద్, కిషోర్ రెడ్డి, తల్లోజి భాస్కర్, సతీష్, కలిగోట శ్రీకాంత్, క్రాంతి, శేఖర్, కాదాస్తు శ్రీనివాస్, సంతోష్, ఆర్టీసీ కార్మికుల ప్రెసిడెంట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి మున్సిపాలిటీలో ముగ్గురు కోఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి

### ఒక కో ఆప్షన్ స్థానం ఖాళీ

### ముగ్గురు బిజెపి కౌన్సిలర్లు హాజరు

### కోరం కోసం చక్రం తిప్పిన చైర్మన్ లింబాద్రి









**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి పురపాలక సంఘంలో కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ శుక్రవారం చైర్మన్ మైలారపు లింబాద్రి అధ్యక్షతన నిర్వహించారు. కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆరుగురు హాజరు కాగా ఇండిపెండెంట్ లు నలుగురు హాజరయ్యారు. ముగ్గురు కో ఆప్షన్ సభ్యుల కోసం మున్సిపల్ చైర్మన్ లింబాద్రి అనూహ్య పరిణామాల మధ్య చక్రం తిప్పి బిజెపి నుండి సస్పెండ్ అయిన చెర్లపల్లి మీనా అలాగే బిజెపి కౌన్సిలర్లు బోడ్ల రమేష్, అరిసె వనజ అరిగేల అనూష ముగ్గురు హాజరయ్యేలా చేశారని రాజకీయ వర్గాల రూమర్లు వినిపించాయి . దీంతో కోరం 14 కు చేరుకుంది. వీరు ముగ్గురు కో ఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, నాలుగో స్థానానికి పోటీలో ఉన్న చెరుకు రవీందర్ కు నిర్వహించిన ఓటింగ్‌లో ఏ అభ్యర్థికి అవసరమైన సాధారణ మెజారిటీ లభించక పోవడంతో ఆ స్థానం ఖాళీగా మిగిలింది. ఎన్నికైన కోఆప్షన్ సభ్యులుగా గజం లక్ష్మి, షాద్నాజ్, పన్నాల మాధవ రెడ్డి ఎన్నికయ్యారని. వీరి ఎన్నిక ఏకగ్రీవంగా పూర్తయినట్లు మున్సిపల్ కమిషనర్ స్పందన తెలిపారు. అయితే, మిగిలిన అభ్యర్థులలో నుండి





సి.హెచ్. రవీందర్‌ను వాయిస్ ఓటు పద్ధతిలో ఎన్నుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, ఆయనకు సభ్యుల నుంచి సాధారణ మెజారిటీ మద్దతు లభించలేదు. దీంతో నాలుగో కోఆప్షన్ సభ్యుని స్థానం ఖాళీగా ఉంచుతూ, తదుపరి సమావేశంలో మళ్లీ ఎన్నిక నిర్వహించనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

# ఉచిత వడదెబ్బ నివారణ హోమియోపతి చుక్కల మందు పంపిణి

**రామగిరి ప్రభాతవార్త**

సింగరేణి రామగుండం ఎస్ఎంఎస్ ప్లాంట్ ఉద్యోగులకు వేసవి జాగ్రత్తలు వివరిస్తూ, వడదెబ్బ నివారణకు హోమియోపతి చుక్కల మందును సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. శుక్రవారం ప్లాంట్ ఆవరణలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఉపరితల గనిలో ఎండలో బ్లాస్టింగ్ కోసం డ్రిల్డ్ హోల్స్ లో మందు నింపే పనులు చేసే కార్మికులు తీవ్ర ఎండకు వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్లాంట్ లో పనిచేసే సుమారు 90 మంది కాంట్రాక్టు, శాశ్వత ఉద్యోగులకు హోమియో చుక్కల మందు వేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి, గౌరవ సలహాదారు నూక రమేష్, ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజర్ శరవరన్, కొలిపాక సారయ్య, ప్లాంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

# రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కూన గోవర్ధన్.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కూన గోవర్ధన్ అన్నారు. మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్, ఏఎస్ఆర్ తండా, మెట్ల చిట్టాపూర్, మేడిపల్లి,సత్తక్కపల్లి గ్రామాలలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్, తహశీల్దార్ నీత తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ మాట్లాడుతూ..ప్రతీ ఒక్క రైతు ధాన్యాన్ని తప్పకుండా కొనుగోలు చేయడం జరుగుతుందని, ధాన్యాన్ని చక్కగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి ప్రభుత్వ మద్దతు ధరవరి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ ఏ గ్రేడ్ కు రూ.2389/,కామన్ గ్రేడ్ ధర రూ.2369/పొందాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాకులు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్ల చేయాలని సూచించారు. ఈకార్య క్రమంలో ఆర్ఐ ఉమేష్,ఆయా గ్రామాల సర్పంచులు చిట్యాల రాజారాం, చిలివేరి విజయ విజయ్ గౌడ్,సురేందర్,అరుణ,రాజేష్,మహేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ లింగారెడ్డి, ఐకేపీ సిసి లు సూరయ్య,అశోక్,సురేఖ, వెంకటరమణ, ఏఈవో భూమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు

**మల్లాపూర్, ప్రభాతవార్త:**



మల్లాపూర్ మండల కేంద్రం లో మేజర్ గ్రామ పంచాయతీ లో పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ.. పంచాయతీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదాను కల్పిస్తూ 1993లో ఇదే రోజున అమల్లోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 ను స్మరించుకోవడానికి భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. 2010లో మొదటిసారిగా జరుపుకున్న ఈ దినోత్సవం, ప్రజాస్వామ్య వికేంద్రీకరణను, క్షేత్రస్థాయి సాధికారతను ప్రోత్సహిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ సోమ రెడ్డి,వార్డు సభ్యులు ముష్కరి రమేష్,కొంపెల్లి రాకేష్,భుక్యా శేఖర్,అల్లె లత,ఏనుగు లక్ష్మివెంకట్ రెడ్డి,అరికుప్పల చిన్న రాజం,ఎనుగంటి నరేష్,ముత్యాల గంగారాజం,ఆశా కార్యకర్తలు సుజాత,ముద్దం సరిత,ఆడెపు జ్ఞానేశ్వరి, ముద్దం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# హై కోర్టు పిసి గోస్ కమీషన్‌ను తప్పు పట్టలేదు

**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం**

**మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై విప్ ఆది శ్రీనివాస్ ఫైర్**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

హైకోర్టు పిసి గోస్ కమిషన్‌ను ఎక్కడ తప్పు పట్ట లేదని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు . శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జీవన్ రెడ్డి ఎవరి మెప్పు పొందడం కోసమే ఇలా మాట్లాడుతున్నారో అన్నారు.ఆయన మాటలు చూస్తే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు అన్నారు. మొన్నటి వరకు కాళేశ్వరం ప్రాజెక్టు పై కేసీఆర్ దోపిడీ చేశారన్న జీవన్ రెడ్డి నేడు వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. కాళేశ్వరం ద్వారా ఎన్ని టీఎంసీలు నీరు ఇచ్చారో ఇంత వరకు లెక్కలు ఎందుకు చెప్పలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై పీసీ గోస్ కమీషన్ మీద వారు మాట్లాడిన మాటలు అబద్ధం అన్నారు.జీవన్ రెడ్డి తీర్పు చదివి మాట్లాడినట్లు లేదు అన్నారు. బిఆర్ఎస్ లో చేరగానే మాటలు మార్చుతున్నారన్నారు .నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పిన విధంగా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. త్వరలోనే మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. తమ్ముడిహట్టి వద్ద నూతన ప్రాజెక్ట్ నిర్మాణం చేపడతాం అన్నారు. సిబి సిఐడి విచారణ జరిగితే కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్నీ బద్నాం చెయ్యాలి అని చేశారు .సీబీఐ విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే కేటీఆర్ హరీష్ రావు డిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలను కలుస్తూ వస్తున్నారు అన్నారు.సీబీఐ



విచారణ మొన్నటి తీర్పు ఎలాంటి అడ్డం కాదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ చూస్తే ఎవరికి భయం అవుతుందో రాష్ట్రంలో ఎన్నికలు నిరూపించాయన్నారు. ఆడవారికి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇప్పటికే అమలు చేశామన్నారు. జీవన్ రెడ్డి సన్నం బియ్యం పథకం మంచిది అని మీరే సిఎల్పి సమావేశంలో చెప్పింది మరిచిపోయారా అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళల పని పనిచేస్తున్నారన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేశారని పేర్కొన్నారు. ఆనాడు బిఆర్ఎస్ పార్టీ పై రాజీలేని పోరాటం చేసి పార్టీలో చేరిన వారం రోజులకే ఇలా మాట్లాడుతున్నారు అన్నారు .రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు .రాష్ట్రంలో ఎవరు ప్రజాపాలన పోవాలి అని ఎవరు కోరుకోవడం లేదన్నారు .కేసీఆర్ కేటీఆర్ హరీష్ లకు తోడుగా ఇప్పుడు మీరు ప్రజా పాలన పోవాలని కోరుతున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, వేలుమల స్వరూప, సూర దేవరాజ్, దేవయ్య, చందన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి**

**శంకర్ చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి డిమాండ్ చేశారు . సమ్మెలో భాగంగా ఆత్మహత్య చేసుకున్న శంకర్ చిత్రపటానికి శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు ఘనమైన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



తోట ఆగయ్య, బిఆర్ఎస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు మొదలగు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య దుర దృష్టకరం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్ గా పని చేస్తూ ఆత్మహత్యకు పాల్పడ్డ శంకర్ గౌడ్ మరణం కుటుంబానికి తీరని లోటని తెలంగాణ రాజ్యా ధికార పార్టీ మండల అధ్యక్షులు మొగిల్ల బాబు పేర్కొన్నారు. శుక్ర వారం ఆయన విలేకరుల సమావేశములో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.చాలీ చాలని వేతనాలతో పని చేస్తున్న ఆర్టీసీ కార్మికులు ప్రతి రోజు ప్రజలను భద్రంగా తరలిస్తున్న, ఉద్యోగులకు ప్రభుత్వం ఎలాంటి భద్రత కల్పించక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కార్మికుల డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించి శంకర్ గౌడ్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బాబు డిమాండ్ చేశారు.

## చలివేంద్రం ప్రారంభం

**తంగళ్ళపల్లి ప్రభాతవార్త:**తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో చలివేంద్రాన్ని సర్పంచ్ గాధగోని సాగర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఎండలు అధికంగా ఉండడం వల్ల ప్రతి ఒక్కరు అత్యధికంగా నీరు తీసుకోవాలని అన్నారు. అలాగే చలివేంద్రాన్ని ప్రారంభించడంతోపాటు ప్లాస్టిక్ నిషేధమని ప్రజలకు అవగాహన కల్పించడానికి ఫ్లెక్సీ పై పేపర్ ప్లేట్లు ను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాస సందీప్,వార్డు సభ్యులు అమరగొండ ప్రభుదాసు,తిమ్మనగరం దేవదాసు,మాజీ ప్రజా ప్రతినిధులు కడారి రామ్ రెడ్డి,ప్రసాద్,ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య,రమేష్,రాము తదితరులు పాల్గొన్నారు.



## సత్తాచాటిన ఇంటర్ విద్యార్థి హారికకు సన్మానం



**ముస్తాబాద్ ప్రభాత వార్త:**ఇటీవలే వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఆవునూర్ గ్రామానికి చెందిన ఆతికం హరిక ఎంపీసీలో 995/1000 మార్కులు సాధించి,రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినందుకు,జాతీయ పంచా యతీ రాజ్ దినోత్సవం సందర్భంగా అవూనూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ నక్క దాసరి రవి ఆధ్వర్యములో శుక్రవారం హరిక, తల్లితండ్రులను సన్మానించారు.ఈ కార్యక్రమములో ఎంపీఓ మహమ్మద్ వాజిద్,ఎపీఓ ఆనంద్,సెక్రటరీ మల్లికార్జున్,వార్డు సభ్యులు విఓఎ లు తదితరులు పాల్గొన్నారు.

# మడేలేశ్వర మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ఇల్లంతకుంట మండల కేంద్రంలో వచ్చే నెల 6 నుండి 9వరకు జరిగే శ్రీ సీతాలమ్మ మడేలేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవాలకు హాజరు కావాలని స్థానిక ఎమ్మెల్యే కా వ్వంపల్లి సత్యనారాయణ ను కులస్తులు శుక్రవారం ఆహ్వానించారు.రజక సంఘం నాయకులు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమ విశేషాలను వివరించి, ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,సర్పంచ్ మామిడి రాజు,మాజీ ఎంపీపీ వుట్కూరి రమణారెడ్డి,యువజన సంఘాల అధ్యక్షుడు రేగుల కార్తీక్,అంతటి శ్రీకాంత్,నాయకులు ఒగ్గు రమేష్,చిట్టి ప్రదీప్ రెడ్డి,ఒగ్గు మధు,రజక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి రవీందర్,దుర్శెట్టి బాలయ్య, సిరికొండ దేవయ్య,లింగంపల్లి లింగం,సిరికొండ బాలరాజు,అంతగిరి శ్రీనివాస్,అంతగిరి హరికృష్ణ,లింగంపల్లి అజయ్,లింగంపల్లి రాజు ఉన్నారు.



# సిరిసిల్ల వార్త

## జనాభా సర్వేకు సహకరించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



2027లో తెలంగాణ రాష్ట్రంలోజనాభా సర్వే ప్రారంభం కానున్న సందర్భంగా మండల ప్రజలందరూ సహకరించాలని స్థానిక తహసీల్దార్ సురేష్ పేర్కొన్నారు.తహసీల్దార్ కార్యాలయములో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటగా ఇండ్ల జాబితా తయారు చేయడం జరుగుతుందన్నారు.మండల ప్రజలు వ్యక్తిగత ఎనిమిరేషన్ కు సహకరించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు ఇండ్ల జాబితా కోసం సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.మండలంలోని సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

## యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి

**జిల్లా క్రికెట్ అధ్యక్షుడు లింగారెడ్డి**

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం విజయవంతంగా ముగిసింది.ఈ మండల స్థాయి క్రికెట్ టోర్నీలో గెలుపొందిన జట్లకు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పూర్మాని లింగారెడ్డి బహుమతులను అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా క్రికెట్ అధ్యక్షుడు లింగారెడ్డిని క్రీడాకారులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలుల బీభ త్సవానికి లేచిపోయిన రేకులు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



సేవలాల్ తండాకు చెందిన ముడవత్ నర్సింలు యొక్క రేకుల షెడ్డు గురువారం వీచిన ఈదురుగాలులకు రేకులు గాలిలోకి లేచిపోయి,ఇంట్లో ఉన్న టీవీ,ఫ్రిజ్‌లు ధ్వంసమయ్యాయి.లక్ష రూపాయల మేర నష్టం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని అన్నారు. ప్రకృతి బీభత్సవానికి మాలాంటి పేదల ఇండ్లు ధ్వంసమవడం చాలా దురదృష్టకరమని ముడవత్ నర్సింలు అన్నారు.అటవీ ప్రాంతములో వుండే మా తండాలకు ప్రకృతి విపత్తుల నుండి రక్షణ కల్పించాలని కోరారు.

# సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

**నామీనేటెడ్ విధానంపై నిర్ణయం వెనక్కి తీసుకోవాలి**

**ప్రజాస్వామ్యయూతంగా సహకార ఎన్నికలు నిర్వహించాలి**

**పిఎసిఎస్ తాజా మాజీ అధ్యక్షుల డిమాండ్**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) , జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు (డిసిసిబి ) ఎన్నికలు నిర్వహించడానికి బదులుగా, రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేస్తామన్నడం సరికాదని పోతారం పిఏసిఎస్ తాజా మాజీ అధ్యక్షులు ఆయిల్ నేని సాగర్ రావు పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జగిత్యాల, గొల్లపెల్లి, చందోలి, అనుకపల్లి తాజా మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు, జై చిరంజీవ పత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి, రాజా సుమన్ రావు, వెంకట మాధవ్, మధుసూదన్ రావు లు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విరుద్ధమని, ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేకనే ప్రభుత్వం అడ్డదారిలో నామినేటెడ్ విధానాన్ని తెస్తోందని నాయకులు విమర్శిస్తున్నారు. సహకార సంఘ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో జరపాలని, సంఘంలోని సభ్యులు ఎన్నుకోవాలి కానీ నామినేటెడ్ రూపంలో సంఘ సభ్యులు ఎన్నుకోబడకూడదని వారు పేర్కొన్నారుఈ ప్రభుత్వానికి వసూళ్ల పైన సెటిల్మెంట్ల పైన మాత్రమే చిత్తశుద్ధి ఉందని, సహకార వ్యవస్థ కాంగ్రెస్ కార్యకర్తల పదవుల పందెం కాదని, జిల్లాలో ఉన్న 52 సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించాల్సిందేనని వారు పేర్కొన్నారు.అలాగే రైతులే ముఖ్యమని, సహకార రంగానికి రైతులే వెన్నుముక అని, రాజకీయ జోక్యం వల్ల ఈ వ్యవస్థ నిర్వీర్యమవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తు సహకార వ్యవస్థ రైతుల చేత నిర్మించబడి ఉంటుంది దాన్ని నిర్వీర్యం చేయాలని ప్రభ్నుత్వ కుట్రలు పన్నుతు, ఎన్నికల్లో గెలవేమోనని ప్రభుత్వం బయపడుతుందని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి సహకార సంఘ సభ్యులను నామినేటెడ్ చేస్తే..మోడీ అసెంబ్లీకి ఎమ్మెల్యేలను నామినేటెడ్ చేస్తా అంటాడని ప్రజాస్వామ్యాన్ని కూణీ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సహకార సంఘాలపై ప్రభుత్వం కక్ష్య సాధింపు తగదని ఆక్షేపిస్తూ, సహకార వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని వారు ఆరోపిస్తున్నారు. మొత్తంగా, సహకార సంఘాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలని, నామినేటెడ్ కమిటీల ఏర్పాటును అడ్డుకుంటామని సహకార సంఘం నాయకులు స్పష్టం చేస్తున్నారు.ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే న్యాయపోరాటం చేస్తామని, అలాగే రైతులను సమీకరించి ప్రజాక్షేత్రంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# కన్నుల పండుగగా స్టాండర్డ్ స్కూల్ 20వ వార్షికోత్సవ వేడుకలు



**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్టాండర్డ్ క్రియేటివ్ స్కూల్ యొక్క 20వ వార్షికోత్సవ వేడుకలు ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గొడికె గంగాధర్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ పౌరులని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో స్టాండర్డ్ స్కూల్ అభినందనీయం అన్నారు.విద్య అనేది మార్కుల వేట కాకుండదని సమాజం పట్ల బాధ్యత నైతిక విలువలు నేర్పే ఆయుధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు బహుమతులు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాల అండగా నిలబడుతుందని వారి విజయాలు తల్లిదండ్రులకు పాఠశాలకు గర్వకారణమని పునరుద్ఘాటించారు. ఆనంతరం సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో శ్యామ్ శశిధర్ న్యాయవాది సూర్యనారాయణ ప్రసాద్ మహమ్మద్ గౌరి హెడ్ మాస్టర్ సరళ ఉపాధ్యాయులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పిల్లల చదువు కోసం సర్పంచుల ఆరాటం

**-కండ్లపల్లి స్కూల్ 9 వ తరగతికి అప్ గ్రేడ్ చేయాలని**

**ఎమ్మెల్యేకు వినతి**



**బీర్పూర్ ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలో జిల్లా అప్పర్ ప్రైమరీ స్కూల్ను ఆఫ్ గ్రేడ్ చెసి 9 వ తరగతి వరకు చేయాలని కోరుతూ మంగేల, చర్లపల్లి, రంగసాగర్, కండ్లపల్లి గ్రామాల సర్పంచులు, వారి పాలకవర్గ సభ్యులతో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్కు వినతిపత్రం సమర్పించారు.మారుమూల గ్రామాల్లోని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, వారు చదువును మధ్యలోనే ఆపేయకూడదనే లక్ష్యంతో ఆ గ్రామాల సర్పంచులు నడుం బిగించారు. .ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, దూరభారం.. చదువుకు ఆటంకంగా మారుతోందని కండ్లపల్లిలో ప్రస్తుతం అప్పర్ ప్రైమరీ స్కూల్ మాత్రమే అందుబాటులో ఉందన్నారు. 9, 10 తరగతులు చదువుకోవాలంటే విద్యార్థులు సుమారు 5 నుండి 10 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలు, మారుమూల పల్లెల విద్యార్థులు అంత దూరం వెళ్లలేక ప్రాథమిక స్థాయిలోనే చదువును ఆపేస్తున్నారని (డ్రాపౌట్స్) ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నుండే కండ్లపల్లిలో 9 వ తరగతి అప్ గ్రేడ్ చెస్తే చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులందరికీ ఎంతో మేలు జరుగుతుందని వారు వివరించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న తపనతోనే తామంతా ఏకమై ఈ వినతి పత్రం ఇస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఈ సంవత్సరం 9వ తరగతి వరకు అప్డేట్ చేస్తే తర్వాత హై స్కూల్ కూడా ఇక్కడ ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.సర్పంచుల విన్నపాన్ని సానుకూలంగా విన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్.. ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి,ఆ పాఠశాలను 9వ తరగతి అప్ గ్రేడ్ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ విన్నపానికి సానుకూలంగా స్పందించినందుకు ఎమ్మెల్యేకు సర్పంచులు మరియు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కండ్లపల్లి సర్పంచ్ తొగిటి సత్తవ్వ, తొగిటి సురేందర్, ఉప సర్పంచ్ ఎనగంటి రమేష్, రంగసాగర్ సర్పంచ్ బోడ సాగర్, చర్లపల్లి సర్పంచ్ మసీద్ తిరుపతి, మంగెల సర్పంచ్ బనక సతీష్ మరియు ఆయా గ్రామాల పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మారం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం చిన్నారులకు అన్నప్రాసన

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ పొలాస సెక్టర్ సూపర్వైజర్ రాజశ్రీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం,చిన్నారులకు అన్నప్రాసన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పరమల సుమలత మల్లేష్, ఉపసర్పంచ్ దీకొండ ప్రేమ్ నాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజశ్రీ ,సర్పంచ్ సుమలత మాట్లాడుతూ... గర్భిణీలు,బాలింతలు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకా హారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం గర్భిణీలకు పండ్లు, పూలు, గాజులు సమర్పించి సంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించి దీవించారు.ఆరు నెలలు నిండిన చిన్నారులకు మొదటిసారిగా అన్నం తినిపించి,అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గీతతో పాటు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



# కన్నతండ్రిని పోషించని కర్కష కొడుకులు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



తన కొడుకులు సత్తయ్య, శేఖర్లు పోషించడం లేదని జిల్లా లోని భీర్పూర్ మండలం కమ్మునూర్ గ్రామానికి చెందిన తోట భూమరాజం అనే వృద్ధుడు (76) జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. కాగా ఆ వృద్ధుడు శుక్రవారం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేకరుల కు తన గోడు వినిపించారు. తన పెద్ద కొడుకు సత్తయ్య నాకు సంబందించిన 5ఎకరాల 14 గుంటలు బలవంతంగా పట్టా చేయించు కున్నాడని, మరో 1ఎకరం 9 గుంటలు నా పెద్ద కొడుకు అతని బిడ్డల పేరిట పట్టా చేయించుకున్నప్పటికీ పెద్ద కొడుకుతో పాటు చిన్న కొడుకు శేఖర్ లు నన్ను పోషించక పోవడంతో అనారోగ్యంతో, కన్నులు కూడ సరిగా కనపడక తినడానికి తిండి లేక పలు ఇబ్బందులు పడుతున్నానని రోధించాడు. అనంతరం ఆ వృద్ధుడిని హరి అశోక్ కుమార్ తీసుకెళ్లి ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా ఆ వృద్ధుని కేసులో ఇదివరకే వయో వృద్ధులు సంరక్షణ చట్టం కింద ఇచ్చిన ఉత్తర్వులు పాటించని కొడుకులకు తీర్పు ఉల్లంఘన కింద 6నెలల జైలు శిక్ష విధింపునకు కేసు నమోదు చేశారు. వృద్ధుడి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి, సంఘ ప్రతి నిధులు గౌరి శెట్టి విశ్వనాతం, వెల్ముల ప్రకాష్ రావు తదితరులున్నారు.

# సారంగాపూర్ మండల బీఆర్ఎస్ శ్రేణుల హర్షం

**సారంగాపూర్ ప్రభాత వార్త:**



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు, మాజీ మంత్రి హరీష్ రావ్ లకు హైకోర్టులో ఊరట దక్కింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయంటూ.. దీనిపై విచారణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్పై దాఖలైన పిటిషన్లపై కోర్టు కీలక తీర్పును వెల్లడించింది. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటును సమర్థించిన హైకోర్టు.. ఆ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది దీనికి గాను శుక్రవారం సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు పత్రిక సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీ మంత్రి హరీష్ ల పైన రాష్ట్ర హైకోర్టులో కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష కట్టి హైకోర్టులో కేసులు వేయగా పూర్తి స్థాయిలో విచారించి ఎలాంటి అవకతవకలు జరగలేదు అని హైకోర్టు తీర్పు ఇచ్చింది చిన్నచిన్న లోపాలు ఉన్నచో వాటిని సరిచేసి రాష్ట్ర ప్రజానీకానికి తాగునీరు సాగునీరు అందించాలని హైకోర్టు సూచించింది అని వారు హర్షం వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు కొంద్ర రామచంద్రారెడ్డి, పాంపర్తి రంజిత్,సాంబారి గంగాధర్, గడ్డం మైపాల్ రెడ్డి,కొక్కు గంగారం, కళగిరి సత్యనారాయణరెడ్డి, మేకల జలంధర్,కంచర్ల శ్రీనివాస్, భూత గడ్డ అంజన్న, ఏలేటి లింగారెడ్డి,మేకల గంగ లచ్చం, కుంటాల మల్లయ్య,బొల్లారం హనుమంతు,దూలూరి గంగాధర్, భూక్య గంగాధర్, భూత గడ్డ రమేష్, బేరా మహేష్, సాంబారి మైపాల్, భూతగడ్డ వెంకటేష్, నోముల తిరుపతి రెడ్డి,మానుక రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లిలో పిడిఎస్ రైస్ పట్టివేత

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో ఒక ఇంట్లో పిడిఎస్ రైస్ స్టోరేజీ ఉందని పక్క సమాచారం మేరకు రైడ్ చేయగా 40 బస్తాలు 20 క్వింటాళ్లు బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు డిటిసిఎస్ రవీందర్ రెడ్డి, మహేష్ లు తెలిపారు.

# హుజురాబాద్ లో శంకర్ గౌడ్ మృతికి సంతాపం

## -- ఆర్టీసీ కార్మికుల ర్యాలీ

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందడం పట్ల సంతాపంగా శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో ఆర్టీసీ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. బస్ డిపో నుండి ఆర్టీసీ కార్మికులు మృతి చెందిన శంకర్ గౌడ్ చిత్రపటాన్ని పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బస్టాండ్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారంగా ఏర్పడి శంకర్ గౌడ్



మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి వల్లనే శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి మృతి చెందాడని అన్నారు. ఒక నిండు ప్రాణాన్ని ప్రభుత్వం బలికొందని అన్నారు. తాము ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని అడుగుతున్నామని అన్నారు. ఇప్పుడేమో ఆర్థిక భారం అని చెప్పడం ఎంత వరకు భావ్యమన్నారు. వాగ్దానాలు చేసే సమయంలో ఈ విషయం వారికి తెలియదా అని అన్నారు. మృతి చెందిన శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం, రవాణా శాఖ మంత్రి కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణం అన్నారు. తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య, నాయకులు గోశిక మధు, ఎస్. అచ్యుత్ కుమార్, ఇంజం చైతన్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఉస్మాన్ పాషా, జవర్ధన్, డిటిఎఫ్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, పలువురు ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని అప్పుల ఊబి నుండి రక్షించాలి

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిమాండ్

*పెద్దపల్లి, ప్రభాతవార్త:*

ఆర్టీసీ విలీనం అంటే కేవలం జీతాల పెంపు మాత్రమే కాదని, కార్మికుల పూర్తిస్థాయి హక్కులు మరియు భద్రత కల్పించడమని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ స్పష్టం చేసింది. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, రాష్ట్ర



కార్యదర్శి గాండ్ల మల్లేశం మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం 2023లో తీసుకొచ్చిన ఆర్టీసీ విలీన చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, కొత్త సర్వీస్ రూల్స్ విడుదల చేసి కార్మికులందరినీ పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా ఖాళీగా ఉన్న సుమారు 20 వేల పోస్టులను వెంటనే భర్తీ చేసి కార్మికులపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించాలని వారు కోరారు.

ఆర్టీసీ ఆర్థిక పరిస్థితిపై స్పందిస్తూ.. మహాలక్ష్మి   ౣ పథకం, విద్యార్థుల రాయితీలకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని హితవు పలికారు. సుమారు రూ. 3,500 కోట్ల పీఎఫ్ బకాయిలపై స్పష్టత ఇవ్వాలని, యాజమాన్యం వాడుకున్న రూ. 1,200 కోట్ల పీఎఫ్, సీసీఎస్ నిధులను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సంస్థపై ఉన్న రూ. 9,500 కోట్ల పాత అప్పులను ప్రభుత్వమే స్వీకరించి ఆర్టీసీని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. అలాగే, ఇటీవల పని ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్న కార్మికుడు శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, వారికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని పట్టుబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కె. రాజన్న, కాంపల్లి అంజయ్య, భూపాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల డిమాండ్లు తీర్చాలి

## మేయర్ కొలగాని

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కరీంనగర్ లో శుక్రవారం ఆర్టీసీ జేఏసి కార్మికులకు మద్దతు తెలిపారు. ఆర్టీసీ డిపో వద్ద కార్మికులతో కలిసి ఆందోళనలో పాల్గొని నిరసన తెలిపారు. ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు బస్టాండ్ నుండి కార్మికులతో కలిసి అమరవీరుల స్థూపం వరకు మేయర్ శాంతి ర్యాలీ



నిర్వహించారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి సంతాపం ప్రకటించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను పట్టించుకోక పోవడంతోనే ఆత్మహత్యలు చేసుకోవాల్సి న పరిస్తితి ఏర్పడిందని ద్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు చేస్తున్న న్యాయ పోరాటానికి బీజేపి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రబుత్వ మొండి వైఖరితోనే నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందడం జరిగిందని, ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలన్నారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ, వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించి డిమాండ్ల నెరవేర్చాలన్నారు. ఆర్టీసీని బలోపేతం చేసేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు కొత్త బస్సులను కొనుగోలు చేయాలన్నారు. 30 శాతం ఫిట్ మెంట్ తగ్గకుండా 2021 వేతన సవరణలను వెంటనే చేపట్టి ఆర్టీసీ జేఏసి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ జేఏసి ప్రభుత్వం ముందు ఉంచిన 32 న్యాయమైన డిమాండ్ల పై కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, వాటిని నెరవేర్చే దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీసి సంస్థలో నూతన రిక్రూట్ మెంట్ చేపట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్ర, దేవసాని సరస్వతి, మాసం గణేష్, తోట అనిల్, ఆర్టీసీ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూ నిర్వహించినట్లు ఎంపీడీవో వివి వరలక్ష్మి ౣ శుక్రవారం తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సర కార్యాచరణ ప్రణాళిక ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ పథకం ద్వారా ప్రభుత్వం రుణాలు మంజూరు చేసింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సతీష్ రావు, పశు



వైద్య అధికారులు డాక్టర్. సుస్మిత రెడ్డి, డాక్టర్ అరవింద రెడ్డి, వెల్ది బ్యాంక్ మేనేజర్ డి శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం రాజేందర్, ట్రాన్స్పోర్ట్ అధికారి పాల్గొన్నారు.

# వాహనదారులు సీటు బెల్ట్‌ను ధరించాలి.

## తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్

*తిమ్మాపూర్:ప్రభాత వార్త*

భారీ వాహనాలను నడుపుతున్న వారందరు తప్పనిసరిగా సీట్ బెల్ట్‌లను ధరించడంతోనే ప్రమాదాలను నివారిం చవచ్చని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ అన్నారు.భారీ వాహనాలను నడుపుతున్న వారందరు తప్పనిసరిగా సీట్ బెల్ట్‌లను ధరించడంతోనే అరైవ్అలైవ్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం ఎల్ ఎం డి పోలీస్ స్టేషన్ ఎదురుగా సీఐ సదన్ కుమార్ ఆదేశానుసారం వాహనాల తనిఖీ పోలీస్‌లతో కలిసి సీట్ బెల్ట్, హెల్మెట్ లపై వాహనాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు లు తోపాటు భారీ వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సీట్ బెల్ట్, హెల్మెట్ లను పెట్టుకుని వాహనాన్ని నడుపాలని లేనిపక్షంలో ప్రమాదాలు జరిగినప్పుడు సీట్‌బెల్ట్ పెట్టుకోకపోవడం వలన ఎయిర్‌బ్యాగ్స్ ఓపెన్ కావని, తద్వారా ఘోర ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. డ్రైవర్‌తో పాటు ఇతర సీటులో కూర్చున్న ప్రయాణికులు కూడా తప్పకుండా సీట్ బెల్ట్‌లను ధరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలను నడువద్దన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ఉత్తమ పౌరులుగా ఉండాలని కోరారు. ఈ వాహనాల తనిఖీలో ఏఎస్ఐ తిలక్ గౌడ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# జ్యోతిర్వాస్తులో పట్టపొందిన విద్యార్థికి తహసిల్దార్ సన్మానం..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పిజి జ్యోతిర్వాస్తు!! చేసి పట్టా పొందిన సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నోముల సాయిరాం గౌడ్ ను



తాసిల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నోముల సుజాత శ్రీనివాస్ గౌడ్ కుమారుడు నోముల సాయిరాం గౌడ్ .. హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సివిల్ ఇంజనీర్ పూర్తి చేసి.. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో గత రెండు సంవత్సరాలుగా పిజి జ్యోతిర్వాస్తు చేసి అనంతరం . . విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావు చేతుల మీదుగా సర్టిఫికెట్ను అందుకున్నారు. సాయిరాం గౌడ్ మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా నూతన గృహాలకు ప్లాన్లు, పర్మిషన్లు, సర్వేలు కొనసాగిస్తూ జ్యోతిర్ వాస్తును పూర్తి చేశామన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్ రావుల రమేష్ సాయిరాం ను శాలువా కప్పి అభినందించారు.

# మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మత్స్యపారిశ్రామిక



రామక్రిష్ణకాలనీ గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార లి.సంఘం ఎన్నికలను సంబందిత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించినట్లు ఎన్నికల అధికారి సాజిద్ పేర్కొన్నారు.చైర్మన్ గా బోళ్ల శంకర్, ఉపాధ్యక్షులుగా రేగుల శ్రీనివాస్,కోశాధికారి గా దాసరి తిరుపతి,డైరెక్టర్లుగా కోతి రాజ్ కుమార్,పండుగ శ్రీనివాస్,గంగు రాయమల్లు,కోతి మల్లేశం,గోనెల పర్శరాములు,గోనెల ఎల్లయ్య లు ఎన్నికైనట్లు తెలిపారు.నూతన కమిటీ సభ్యులకు ముదిరాజ్ సంఘ నాయకులు అభినందనలు తెలిపారు.

## ఆర్టీసీ కార్మికుల పక్షాన బీఆర్ఎస్ మద్దతు..

### శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు అది ప్రభుత్వ హత్య..

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

ఆర్టీసీ కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మహత్యకు పాల్పడటం ఎంతో బాధాకరమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంఘటన ప్రభుత్వం కార్మికుల సమస్యలను ఎంతవరకు నిరక్ష ్యల్లో చేస్తోందో స్పష్టంగా తెలుస్తుంది ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం వల్లే ఇటువంటి దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కీలకమైన జీఓ విడుదల చేసిందని గుర్తుచేశారు. ఆ జీఓను వెంటనే అమలు చేయాలని ప్రస్తుత ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం ప్రతి



సంవత్సరం సుమారు ..1500 కోట్లు విడుదల చేసి సంస్థను బలోపేతం చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సరైన నిధులు కేటాయించకపోవడం, సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల ఆర్టీసీ ఆర్థికంగా దెబ్బతింటోందని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారం కోసం కలిసి పోరాటం చేయాలని, బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుందని కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె కు సంపూర్ణ మద్దతు.. బీఎస్పీ..

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

గత మూడు రోజులుగా ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారి న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మెకు హుజురాబాద్ నియోజకవర్గంలోని బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పి నాయకులు శుక్రవారం ఆర్టీసీ డిపో వద్ద దీక్షలో పాల్గొని సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 32 డిమాండ్లలో ప్రధానంగా మూడు డిమాండ్లు ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆర్టీసీ కార్మికులకు ఇవ్వవలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట్ డిపోలో గురువారం అమరుడైన ఆర్టీసీ కార్మికులు శంకర్ గౌడ్ మృతికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వంలో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ దొడ్డే సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు మహేందర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిలు వేల్పుల మల్లేష్, డాక్టర్ అంబాల ప్రభాకర్, నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, రామ్ శ్రీనివాస్, మొలుగూరి రమేష్, ఆకునూరి అచ్యుత్, మామిండ్ల మల్లయ్య యాదవ్, గంగారపు ప్రవీణ్, మీడియా ఇన్చార్జ్ మంద జగన్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## వంగపల్లి, అంబాలలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

### .రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..

### మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్...•

*కమలాపూర్: ప్రభాత వార్త.కమలాపూర్:*

హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం కమలాపూర్ మండలంలోని వంగపల్లి, అంబాల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ ధాన్యాన్ని విక్రయించేందుకు వచ్చే రైతులకు తూకంలో తేడాలు, తేమ పేరుతో కోతలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల కొరత లాంటి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజను చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రైతు కంట కన్నీరు చూడకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష ్యం అని, ఆ లక్ష్యానికి అనుగుణంగా పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా కొనుగోళ్లు జరగాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్నదాతలు అండగా నిలబడి ఆశీర్వదించాలని ఝాన్సీ రాణి విజ్ఞప్తి చేశారు. రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు భరోసా లాంటి పథకాలతో రైతు భుజం తడుతున్న ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ధాన్యం కొనుగోళ్లలో వేగం పెరిగిందని, రైతులకు భరోసా వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, డైరెక్టర్లు ఉరుసు తిరుపతి, కిన్నెర కృష్ణమూర్తి, సర్పంచ్ నకీర్తి రాజు, కాంగ్రెస్ నాయకులు పోడేటి బిక్షపతి, హనుమాన్ ప్రసాద్, బోళ్ల సాగర్, అంకతి వెంకటేశ్వర్లు, మాటూరి ఎల్లమ్మ, చందబోయిన సాయి, ప్యాక్స్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల ఎంపిక పారదర్శకం

### -- ఎంపీడీవో సునీత

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత అన్నారు. హుజురాబాద్ మండలంలో ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల మంజూరి కోసం 109 మంది ప్రజలు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకున్నారని, వారిని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రికల్ టూ వీలర్ 8 యూనిట్ల గాను 40 మంది దరఖాస్తులు చేసుకున్నారని, ఎలక్ట్రికల్ త్రీ వీలర్ 4 యూనిట్ల గాను 58 మంది దరఖాస్తులు చేసుకున్నారని, ఒక్క సోలార్ పంపు సెట్ యూనిట్ కోసం ఒక దరఖాస్తు వచ్చిందని, ఎంప 4 యూనిట్లకు గాను పది మంది దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. దరఖాస్తుదారుల్లో గతంలో ఏదైనా ప్రభుత్వ పథకం ద్వారా లబ్ది పొందిన వారికి తిరిగి ఇవ్వరని అన్నారు. ఈ ఇంటర్వ్యూలలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, రవాణాశాఖ అధికారులు, వ్యవసాయ అధికారి, పశు వైద్యాధికారులు, ఐకెపి ఎపిఎం లు పాల్గొన్నారని ఆమె తెలిపారు.



# హుజూరాబాద్ వార్త

## వడదెబ్బ ప్రమాదకరం జాగ్రత్తలతో నివారణ సాధ్యం

### పోస్టర్ ఆవిష్కరించిన.. మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ప్రస్తుత ఎండాకాలం దృశ్య తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలకు గాను ఏర్పాటు చేసిన వడదెబ్బ ప్రమాదకరం జాగ్రత్తలతో నివారణ సాధ్యం అనే పోస్టర్ శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ప్రస్తుత ఎండాకాలం దృశ్య అవసరం ఉంటే కానీ బయటకు రావద్దని ఏదైనా అవసరాల మీద బయటకు వస్తె తగు జాగ్రత్తలు తీసుకోవాలని తలకు, చెవులకు ఏదైనా టవల్ లాంటివి కట్టుకోవాలని సమానుకులం దప్పిక తీర్చే నీరు కానీ నిమ్మరసం లాంటివి తగలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్స్ చింతల శ్రీనివాస్, ఫిరోజ్, డాక్టర్ గొట్టే శ్రావణ్ కుమార్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ సదానందం, ప్రతాప్, అనిల్ కుమార్ లతో పాటు పలువురుపాల్గొన్నారు.

## నాగిశెట్టి అంజమ్మ చూపు సజీవం.....

### నేత్రదానంతో ఇద్దరి అందుల జీవితాల్లో వెలుగులు...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

కరీంనగర్ జిల్లా,జమ్మికుంట పట్టణం డి సి ఎం ఎస్ కాలనీకి చెందిన నాగిశెట్టి అంజమ్మ(55) శుక్రవారం ఉదయం 700గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. యాంసాని సురేందర్ ముద్రకోల రమేష్ సమాచారము మేరకు సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి, డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు



నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వీపీ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్విపి ఐ బ్యాంకు కు పంపించారు. కీర్తిశేషులు నాగిశెట్టి అంజమ్మ నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన , భర్త నాగిశెట్టి కనకయ్య ,కుమారుడు సాయిరాం, కుమార్తెలు ముద్రకోలా రజిత, భర్త సంపత్, గుడ్ల స్వప్న, భర్త శ్రీనివాస్, ముద్ర కోల సరిత, భర్త దేవరాజు లకి సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య , ముత్యాల జగదీశ్వర్ , చిదురాల శ్రీనివాస్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,లగిశెట్టి చంద్రమోళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి కొవ్వొత్తులతో నివాళి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

కార్మికుల కోసం ఆత్మహత్యకు పాల్పడ్డ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందడం పట్ల శుక్రవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పలువురు కొవ్వతులతో నివాళులు అర్పించారు. ఆర్టీసీ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కొవ్వొత్తులతో శంకర్ గౌడ్ కు నివాళులు అర్పించారు. శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్మికుల కోసం ప్రాణాలర్పించిన శంకర్ గౌడ్ త్యాగాన్ని



ఆర్టీసీ కార్మికులు మరిచిపోరని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నా

# అనుమతి లేని ఆసుపత్రులపై ఉక్కుపాదం

**గోదావరిఖనిలో కంటి ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు**

**రెండు ఆసుపత్రులకు నోటీసులు జారీ చేసిన అధికారులు**

**ఆప్టికల్ దుకాణాలపై స్పష్టమైన మార్గదర్శకాలు**

**రిజిస్ట్రేషన్ తప్పనిసరి.. ఉల్లంఘనలకు కఠిన చర్యలు**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

జిల్లాలో అనుమతి లేకుండా నడుస్తున్న ఆసుపత్రులపై వైద్య ఆరోగ్యశాఖ ఉక్కుపాదం మోపుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు గోదావరిఖని పట్టణ పరిధిలోని కంటి ఆసుపత్రులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇటీవల కొన్ని ఆసుపత్రులు నిబంధనలు పాటించకుండా సేవలు అందిస్తున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తనిఖీలలో రెండు కంటి ఆసుపత్రులు అనుమతి పత్రాలు లేకుండా పనిచేస్తున్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. సంబంధిత నిర్వాహకులకు వెంటనే నోటీసులు జారీ చేసి, తగిన అనుమతులు పొందాలని ఆదేశించినట్లు చెప్పారు. అనుమతులు లేకుండా ఆసుపత్రులు నడపడం చట్టవిరుద్ధమని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటానికి సమానమని డీఎంహెచ్ఓ హెచ్చరించారు. ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని సంస్థలపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అలాగే ఆప్టికల్ దుకాణాల విషయంలో కూడా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. కంటి పరీక్షలు నిర్వహించడం ఆప్టికల్ దుకాణాలకు అనుమతి లేదని, ఇది కేవలం అర్హత కలిగిన వైద్యులు మాత్రమే చేయాల్సిన ప్రక్రియ అని తెలిపారు. కొన్ని దుకాణాలు నిబంధనలు ఉల్లంఘిస్తూ స్వయంగా పరీక్షలు నిర్వహిస్తున్నాయనే సమాచారం నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేసినట్లు చెప్పారు. వైద్యులు సూచిం చిన అద్దాలను మాత్రమే విక్రయించాల్సిందిగా ఆప్టికల్ దుకాణ యజమానులకు సూచించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్2010 ప్రకారం ఆసుపత్రులు, కంటి క్లినిక్‌లు, డయాగ్నొస్టిక్ కేంద్రాలు, స్కానింగ్ కేంద్రాలు, ఫిజియోథెరపీ కేంద్రాలు తప్పనిసరిగా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందాలని డీఎంహెచ్ఓ వివరించారు. ఈ చట్టం అమలు ద్వారా వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకుండా సేవలు అందిస్తున్న సంస్థలను గుర్తించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో వైద్య రంగంలో పారదర్శకతను పెంచడానికి ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు కూడా అనుమతి లేని ఆసుపత్రుల్లో చికిత్స పొందకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. మొత్తానికి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ కఠిన చర్యలు చేపడుతోంది. నిబంధనలు పాటించే సంస్థలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, కానీ ఉల్లంఘనలకు పాల్పడితే మాత్రం తప్పకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.



# పెద్దపల్లి వార్త



## సుదీర్ఘ కాలం సేవలందించిన హోంగార్డుకు ఘనంగా వీడ్కోలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా హోంగార్డ్‌గా విధులు నిర్వహించి గోదావరిఖని సబ్ యూనిట్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఎం.డి.షరీఫుద్దీన్ ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం రామగుండం కమిషనరేట్‌లోని అదనపు డీసీపీ అడ్మిన్ కార్యాలయంలో అదనపు డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్ పూలమాల వేసి, శాలువాతో సత్కరించారు. ఎం.డి.షరీఫుద్దీన్ గత 36 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో హోంగార్డ్‌గా నిరంతర సేవలు అందించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, హోం గార్డ్స్ ఆర్.ఐ పెద్దన్న, ఆర్.ఐ అడ్మిన్ శేఖర్, ఆర్.ఐ మల్లేశం ఎంటిఓ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోంది

-బీజేపీ నేత కందుల సంధ్యారాణి

-సమ్మెకు మద్ధతు, హామీలు అమలు చేయాలని డిమాండ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందని బీజేపీ రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి మండిపడ్డారు. శుక్రవారం గోదావరిఖని బస్ డిపో ముందు 3వ రోజు సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆర్టీసీ కార్మికుల కష్టాలు పట్టించుకోవడం లేదని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల బాధలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇటీవల నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి ముమ్మాటికి ప్రభుత్వ నిరక్ష్యమ్లే కారణమని, ఆయనను చంపింది ఈ ప్రభుత్వమేనని ఆరోపించారు. మృతుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంతో పాటు 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. భేషరతుగా కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఒప్పుకొని వారికి న్యాయం చేయాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే ఇప్పుడు మరింత దారుణమైన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు సకాలంలో రాక, బకాయిలు చెల్లించక కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని, సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్వ లక్ష్మీ మ్ర నరసయ్య, పద్మ, ఊరగొండ అపర్ణ, వెల్తూరి సరిత, రాజయ్య, పాకాల నరసింహారెడ్డి, బియ్యాల మహేం దర్, పంగ రవి, మాదరబోయిన రాకేష్, సునీల్, జక్కన బాలు, జక్కుల ప్రవీణ్, పద్మ, శిలారపు కళ్యాణ్, బండారి శాం పటేల్, సింగారం శ్రీకాంత్, బుంగ మహేష్, శారద, తిరుమల, ఆల్చేరి గౌరీ శంకర్, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా సన్‌షైన్ పాఠశాల వార్షికోత్సవం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని పెగడపల్లి గ్రామంలో సన్‌షైన్ స్కూల్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం స్కూల్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. డిజిటల్ క్లాసులు, అబాకస్ శిక్షణ, లూసిడా హ్యాండ్‌రైటింగ్, కరాటే తరగతులు వంటి ఆధునిక విధానాలను ప్రవేశపెట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందిస్తున్నామని చెప్పారు. తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు రూపుదిద్దుకోవడంలో తల్లిదండ్రులు కూడా స్కూల్‌తో కలిసి పనిచేయాలని, ప్రతి విషయంలో పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. “పిల్లలకు ఎప్పటికప్పుడు ప్రేరణ అవసరం. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి పనిచేస్తే పిల్లల భవిష్యత్తు మరింత వెలుగొందుతుంది” అని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. దశావతారం నృత్యం సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించగా, తండ్రి భావాన్ని ప్రతిబింబించే నాటిక ప్రేక్షకుల హృదయాలను కదిలించింది. నాటిక చూసిన ప్రేక్షకులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వార్షికోత్సవం వినోదం, సంస్కృతి, విలువల సమ్మేళనంగా నిలిచింది. ఉపాధ్యాయులు విద్యార్థుల కృషి ఈ విజయవంతమైన కార్యక్రమంలో స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పెగడపల్లివార్డు సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జూలపల్లి, ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పత్తిపాక ఆధ్వర్యంలో జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్, జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మ పోశాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, వాగ్య నాయక్, మహేష్, ఉప సర్పంచ్ అమరాజి మమత రాజకుమార్, లింగయ్య, కొత్త నరసింహులు, నోముల వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ స్వప్నకు జిల్లా కలెక్టర్ నగదు పురస్కారం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకంలో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన 'ఫేస్ అథెంటికేషన్ యాప'ను సమర్థవంతంగా అమలు చేస్తూ, పెద్దపల్లి జిల్లాలోనే కొల నూర్ గ్రామం అగ్రస్థానంలో నిలిచింది. ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మిడి దొడ్డి స్వప్న, గత వారం రోజులుగా ప్రతిరోజూ గరిష్టంగా 194 మంది కూలీలకు హాజరును నమోదు చేస్తూ విశేష ప్రతిభ కనబరిచారు. ఈ ఘనత సాధించినందుకు గాను శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్వప్నను 5,000 రూపాయల నగదు పురస్కారంతో (చెక్) ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పని కల్పించడంలో మరియు ఆధునిక సాంకేతికతను వినియోగిం చడంలో కొలనూర్ గ్రామం జిల్లాకే ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు జిల్లా కార్యక్రమ సమన్వయకర్త సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నూతన తాహసిల్దార్‌కు ఘన సన్మానం

**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మామిడిపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నూతన తాహసిల్దార్ బి.దత్తు ప్రసాద్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మానుమండ్ల శ్రీనివాస్, కందుకూరి అంజయ్య, అమరగాని లింగయ్య, నేరువట్లమహేష్, అడ్డగుంట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుడు శంకర్ ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

## చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల/ ప్రభాతవార్త



నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యకు ప్రభుత్వానికి పూర్తి బాధ్యత వహించాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ డిమాండ్ చేశారు, శుక్రవారం ఆయన మాట్లాడుతూ, న్యాయపరమైన డిమాండ్ల సాధన కు సమ్మె చేపట్టిన ఆర్టీసీ కార్మికులు తమ హక్కుల సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన శంకర్ గౌడ్ కు ఆయన నివాళులర్పించారు, శంకర్ గౌడ్ ఆత్మ బలిదానం తమ హృదయాలను కలిసిందని ఆయన ఆయన అన్నారు, ఇది ఆత్మహత్య కాదు కచ్చితంగా ప్రభుత్వ హత్య అని తక్షణమే శంకర్ గౌడ్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యోగం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ డిమాండ్ చేశారు, అంతేకాకుండా సమ్మెపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సంస్థ హక్కులను కాపాడేందుకు కార్మికులు చేస్తున్న పోరాటంలో టిఆర్ఎస్ పార్టీ పక్షాన మద్దతు ఉంటుందని కూడా ఆయన పేర్కొన్నారు,

# నామినేటెడ్ పదవులతో సహకార సంఘాల నిర్వీర్యం తప్పదు

## బిఆర్ఎస్ మండల నాయకులు బద్దం తిరుపతిరెడ్డి

మల్యాల/ ప్రభాతవార్త



సహకార సంఘాల పాలకవర్గాలను నామినేటెడ్ పద్ధతిలో నియమించుటకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల సహకార సంఘాలు బలహీనమై రైతులకు సహకారం లేకుండా పోతుందని, ప్రభుత్వం నామినేటెడ్ పదవుల నిర్ణయాన్ని విరమించుకోవాలని మల్యాల మండల బి ఆర్ ఎస్ నాయకులు, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు బద్ధం తిరుపతిరెడ్డి కోరారు, శుక్రవారం ఆయన మాట్లాడుతూ, నామినేటెడ్ పదవుల వల్ల రైతులకు ప్రయోజనము ఉండదని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని, తద్వారా గ్రామాల్లో సహకార సంఘాలు బలోపేతం కావడమే కాకుండా రైతులకు జవాబుదారీగా సేవలు అందే అవకాశం ఉందన్నారు, నామినేటెడ్ పదవులు పార్టీ పరంగా మారితే రైతులకు ప్రయోజనం ఏమిటనీ ఆయన ప్రశ్నించారు, సంఘాలకు ఎన్నికలు జరిపినప్పుడే వాటి పనితీరు మెరుగుపడి తద్వారా రైతులు సంఘాలు ప్రగతి పథంలో నడుస్తాయని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకోవాలని ఆయన కోరారు,

# సిబిల్ స్కోర్ పడిపోకుండా రైతులు రుణాలు చెల్లించాలి

మల్యాల /ప్రభాతవార్త



సహకార సంఘాల ద్వారా రుణాలు పొందిన రైతులు తమ బకాయిలను వెంటనే చెల్లించాలని మల్యాల, తక్కల్లపల్లి సింగిల్ విండో ల సీఈఓ లు రుత్త శ్రీనివాస్, కొమరవెల్లి మనోజ్ కుమార్ లు కోరారు, శుక్రవారం వారు "ప్రభాతవార్త"తో మాట్లాడుతూ, రైతుల ఖాతాలను సిబిల్ స్కోర్ తో అనుసంధానం చేయడం జరిగిందని, దీనివల్ల రైతుల ఖాతాలపై సిబిల్ స్కోర్ అప్డేట్ అయినందున రైతులు సకాలంలో తమ రుణాలను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు, ముఖ్యంగా వంట రుణాలు పొందిన రైతులు తమ రుణాలపై వడ్డీని చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని, దీర్ఘకాలిక రుణాలు పొందిన వారు తమ పెండింగ్ కిస్తులను చెల్లించాలని, రుణాలను కూడా చెల్లించినట్లయితే సిబిల్ స్కోర్ మెరుగ్గా ఉంటుందని, లేకుంటే రైతుల సిబిల్ స్కోర్ పడిపోయి భవిష్యత్తులో రుణాలు పొందుటకు అవరోధం ఏర్పడుతుందని రైతులు గ్రహించాలని వారు కోరారు, మల్యాల తక్కలపల్లి సింగల్ విండో పరిధిలోని గ్రామాల రైతులు తమ రుణాలను వడ్డీలను చెల్లించి సిబిల్ స్కోర్ పడిపోకుండా రైతులు జాగ్రత్తలు వహించాలని వారు సూచించారు, అంతేకాకుండా పాలకమండలి పదవుల కు ఎటువంటి డ్యూ లేకుండా రైతులు తమ బకాయలు చెల్లించుకోవాలని కూడా వారు సూచించారు,

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల /ప్రభాతవార్త



ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ కోరారు, శుక్రవారం మండలంలోని తక్కలపల్లి, లంబాడి పల్లి, కొంపల్లి, సర్వపూర్, బలవంతపూర్ లో కొనుగోలను ఆయా గ్రామాల సర్పంచ్ లు నాయకుల తో కలిసి కేంద్రాలను ప్రారంభించారు, కార్యక్రమంలో మల్యాల, తక్కలపల్లి సింగిల్ విండో సీఈవోలు రుత్త శ్రీనివాస్, కొమరవెల్లి మనోజ్ కుమార్ తో పాటు నాయకులు పాల్గొన్నారు,

# అంగన్వాడీల అందించిన మొబైల్ ఫోన్స్ పై విచారణ డిమాండ్

మల్యాల /ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 38 వేలకు పైగా ఉన్న అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న మొబైల్ ఫోన్ల కొనుగోలులో అవకతవకలు జరిగినట్లు అనుమానాలున్నాయని జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు ఆరోపించారు, ఇందులో కేంద్ర ప్రభుత్వం మిషన్ పక్ష పోషన్ అభియాన్ ద్వారా 60 శాతం నిధులు ఉన్నాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వం శాంసంగ్ కంపెనీకి చెందిన ఓల్డ్ అవుట్ డేటెడ్ 4 జి ఫోన్లను ఇవ్వడం పై అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ఆయన అన్నారు, ప్రస్తుతం పై5 జి నెట్వర్క్ లో ఉన్నప్పటికీ ,పల్లెల్లో పై 5జి లేదు కాబట్టే 4జీ ఇచ్చామని ప్రభుత్వం చెబుతుందని, ఇందులో అవినీతిని తప్పించుకోవడానికి 54 కోట్ల టెండర్లు కచ్చితంగా అవినీతి జరిగిందని దీనిపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు,

# ఐఐటీలో నరేంద్ర విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

గంగాధర,ప్రభాత వార్త :

మండల పరిధిలోని లక్షీ ్మదేవి పల్లి నరేంద్ర విద్యాలయం హై స్కూల్ విద్యార్థులు ఐఐటిలో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం గుజ్జుల గోపాల్ రెడ్డి తెలిపారు. బ్రెయిన్ మ్యాపింగ్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఐటి కోర్సులో ఆరవ ఏడవ తరగతి విద్యార్థులకు పాఠశాల స్థాయిలో కోచింగ్ ఇచ్చి, ఆయా తరగతులకు టాలెంట్ పరీక్షలు నిర్వహించారు ఆరవ తరగతిలో ఏ.మేఘన్, జి వాస్విక్,జు.సాయిప్రతిస్,లు గోల్డ్ మెడల్స్,సాధించారు ఏడో తరగతిలో ఏ అక్షి త,డి సంజన, ఏ అభిషేకు, లు గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే ఆర్,నిహాల్ గౌడ్ కీ ప్రశంసా పత్రం అందించారు ఐఐటి కోర్సులో గోల్డ్ మెడల్ సాధించడం పై పాఠశాల యజమాన్యం తల్లిదండ్రులు అధ్యాపక బృందం విద్యార్థులు హర్ష వ్యక్తం చేశారు ఐఐటి కోర్స్ తో పాటు అబాకస్, వేదిక డిజిటల్ తరగతులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు కార్యక్రమంలో సబ్జెక్టు బోధకులు కరుణాకర్, డి అరుణ్ , అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు







# కొండగట్టు అంజన్నకు వెండి గదను అందజేసిన రామగుండం ఎమ్మెల్యే సతీమణి

మల్యాల/ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి సందర్శించి, శ్రీ స్వామివారినీ దర్శించు శ్రీ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా సుమారు రూ,138000 విలువ గల 453 గ్రాముల వెండి గదను కానుకగా శ్రీ ఆంజనేయస్వామి వారికి బహుకరించారు, ఆలయ అర్చకులు ఈ సందర్భంగా వేదొక్త ఆశీర్వచనం తో లడ్డు ప్రసాదాన్ని అందజేశారు, కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి ముఖ్య అర్చకులు రాము, టెంపుల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ అశోక్ పాల్గొన్నారు,

# కొండగట్టు చిన్న జయంతి కొబ్బరికాయలు,బియ్యం కు వేలం

మల్యాల/ ప్రభాతవార్త



కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల ఒకటి నుండి మూడు వరకు జరిగిన చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తుల సమర్పించుకున్న కొబ్బరికాయలు బియ్యం తదితర వస్తువులను శుక్రవారం అధికారులు వేలం నిర్వహించారు, ఈ సందర్భంగా కొబ్బరికాయలు రూ,42000 ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు, అదేవిధంగా,మాల ల ద్వారా రూ, 5,00500, బియ్యం కిలో రూ, 17 చొప్పున, ఖాళీ డబ్బాలు ఒక్కో దానికి రూ 21 చొప్పున వేలం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు, కార్యక్రమంలో ఆలయ ఈవో అంజన రెడ్డి ఏఈఓ హరిహరనాథ్ సూపరిండెంట్ లు సునీల్ ,చంద్రశేఖర్ ఏసీ కార్యాలయం ఇన్స్పెక్టర్ రాజమోళి, అశోక్, రామేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు,

# వేసవిలో లబ్ధిదారులకు అంగన్వాడి సేవలు సక్రమంగా అందజేయాలి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు శుక్రవారం ప్రాజెక్టు స్థాయి సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలకు సేవలను సక్రమంగా లబ్ధిదారులకు అందించాలని అన్నారు, వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నందు న పిల్లలు గర్భిణీలు బాలింతలకు తగు సలహాలను సూచనలను అందజేసి, ఎండ దెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు, కార్యక్రమంలో మల్యాల ప్రాజెక్టు సీడీపీఓ వీరలక్షి ్మ అసిస్టెంట్ సిడిపిఓ అరవింద సూపర్వైజర్లు పవిత్ర, శారద ,జానకి, సుధారాణి, జ్యోతి, మహేశ్వరి, ఉమారాణి సుభద్ర డిసిపిఓ హరీష్, కోఆర్డినేటర్ శ్రవణ్, లక్ష ్మణ్ తో పాటు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు,

వేములవాడ వార్త

# నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలి

- వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్స్ అందుబాటులో ఉంచాలి

-జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

వేములవాడ, ప్రభాతవార్త:



నిబంధనలకు అనుగుణంగా తేమ శాతాన్ని పరిశీలించి, ధాన్యం కొనుగోళ్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. వేములవాడ మండలం అనుపురం, బోయినపల్లి మండలం విలాసాగర్, జగ్గారావుపల్లి, కొదురుపాకలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాలు పడితే ఇబ్బందులు కగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనం తరం బోయి నపల్లి మండలం విలాసాగర్‌లోని సస్యలక్ష్మి, స్వస్తిక్ ఇండస్ట్రీస్, జగ్గారావుపల్లిలో సుహాస్ ఆగ్రో రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్‌తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలకు వెళ్లేలా సహకరించాలన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

-పాల్గొన్న సర్పంచ్, ఐసిడిఎస్ సూపర్వైజర్

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు, సర్పంచ్ కట కం మల్లేశం, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు చిన్నారులకు విజ్ఞాన కేంద్రాలుగా పనిచేస్తున్నాయన్నారు. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలు పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని అక్కడే మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ కార్యక్రమాల ద్వారా శారీరక మానసిక భాష, సృజనాత్మకత అభివృద్ధి జరుగుతుందన్నారు, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు ఆటపాటల ద్వారా ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యను అభ్యసిస్తారన్నారు, గ్రాడ్యుయేషన్ డే లో భాగంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి,సర్పంచ్ మల్లేశం చిన్నారులకు నోటు బుక్కులను, పెన్సిల్స్ పంపిణీ చేశారు, విద్యార్థులకు సర్పంచ్ అసె స్మెంట్ కార్డులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లపు ఈసాక్, వార్డు సభ్యులు న్యాత సుమన్, పొక్కిలి ప్రజ్వల అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, గసికంటి రేణుక పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## జనగణన బాధ్యతయుతంగా పూర్తి చేయాలి

తహసిల్దార్ భూపతి

చందుర్తి ప్రభాతవార్త:



జనగణన 2027ను ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని తహసీల్దార్ భూపతి అన్నారు. చందుర్తి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జనగణన 2027లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన ఎన్యూమరేటర్లకు శిక్షణ తరగతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి.. నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. జనగణన బృందాలకు రెండు విడుదలగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నూతనంగా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సందర్భంగా జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్,జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్,గొల్లపల్లి మాధవి లత హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఎమ్మెల్సీని కలిశారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, అనుచరులు పాల్గొన్నారు.



## కట్ట లింగంపేటలో పెద్దమ్మ బోనాల పండుగ

చందుర్తి ఏప్రిల్ : ప్రభాతవార్త



చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు పాల్గొన్నారు. పెద్దమ్మతల్లి ఉత్సవాలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

## సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ బ్రోచర్ ఆవిష్కరణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



క్రీడలను ప్రోత్స హించాలనే ఉద్దేశంతో సుల్తానాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ కికెట్ పోటీల బ్రోచర్‌ను మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ శుక్రవారం ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వాహకులతో కలిసి బ్రోచర్‌ను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమారావు చేతుల మీదుగా పోటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.పోటీలలో విజేతగా నిలిచిన జట్టుతో పాటు ద్వితీయ స్థానం పొందిన జట్టుకు ఆకర్షణీయ బహుమతులు, ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతల రాజు, నిర్వాహకులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల భవనాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ పరిధిలో గల తిప్పాపూర్ లో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మహిళా సంఘాల భవన నిర్మాణ పనులకు మోక్షం లభించనుంది. శుక్రవారం పట్టణంలోని తిప్పాపూర్ ప్రాంతంలో గల 7, 8 వార్డుల్లో అసంపూర్తిగా ఉన్న భవనాలను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గతంలో ఈ భవనాల నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ వివిధ కారణాల వల్ల మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో భవనాలు నిరుపయోగంగా మారి మహిళా సంఘాల కార్యకలాపాలకు ఆటంకం కలుగుతోంది. ఈ నేపథ్యంలో చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు ఎల్ల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ లతో కలిసి భవన నిర్మాణ పురోగతిని, మిగిలి ఉన్న పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషితో ఈ భవనాల పూర్తికి అవసరమైన ప్రత్యేక నిధులను త్వరలోనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. నిధులు విడుదలైన వెంటనే యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు అందుబాటులోకి వస్తే వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి, శిక్షణా కార్యక్రమాలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇ అనన్య, మున్సిపల్ సిబ్బంది, నాయకులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్‌లో ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఎంపిక ఇంటర్వ్యూలు నిర్వహణ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిన్న (24 .04.2026) ఎస్సీ కార్పొరేషన్ 2025-26 సంవత్సరానికి సంబంధించిన వ్యక్తిగత రుణాల మంజూరీ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ షెడ్యూల్డ్ కాస్ట్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టారు.మొత్తం అరవై ఆరు మంది అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోగా, వేములవాడ రూరల్ మండలానికి ద్విచక్ర వాహనాలు (ఆరు), త్రిచక్ర వాహనాలు (మూడు), సోలార్ యూని వర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్ (ఒకటి), పాల పశువులు (మూడు), శిక్షణ కార్యక్రమాలు (మూడు) కలిపి మొత్తం పదహారు యూనిట్ల లక్ష్యం కేటాయించబడింది. అభ్యర్థుల అర్హతలు, ఆర్థిక స్థితి, ఉపాధి అవకాశాలు వంటి అంశాలను పరిశీలిస్తూ ఇంటర్వ్యూలు నిష్పక్షపాతంగా నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కే. శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి డి. స్వప్న, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేములవాడ శాఖ అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ శ్రీ బి. తనుష్, మండల పంచాయతీ అధికారి శ్రీ ఎస్. రమేష్, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీ పి. ఉపేందర్, ఐకెపి శాఖ ఏపీఎం శ్రీ రాజు, వెటర్నరీ శాఖ నుండి శ్రీమతి బి. మాధవి తదితరుల సమక్షంలో నిర్వహించారు. అభ్యర్థులకు రుణాల వినియోగంపై అవగాహన కల్పిస్తూ, బ్యాంకు అనుసంధాన విధానం, సబ్సిడీ ప్రయోజనాలు, యూనిట్ల నిర్వహణ, తిరిగి చెల్లింపు విధానం వంటి విషయాలను అధికారులు వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి సాధించుకోవాలని, అందిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# భూముల రీ సర్వే ప్రక్రియలో రైతులు సహకరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**ధర్మపురి,ప్రభాతవార్త:** భూముల రీ సర్వే ప్రక్రియలో రైతులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత రైతులను కోరారు. ధర్మపురి మండలం, గాదెపెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం భూముల రీసర్వే ప్రక్రియను ప్రారంభించగా,ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ హాజర య్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూముల రీ సర్వే ద్వారా అత్యాధునిక సాంకేతికతో భూములను కొలవడం జరుగుతుందని,రైతుల భూములకు ఖచ్చితమైన సరిహద్దులు నిర్ణయించడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి తగాదాలు ఉండవని వివరించారు.సర్వే బృందం రైతుల పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతులు తమ పాత పాస్ పుస్తకాలు, ఇతర ఆధారాలతో



అందుబాటులో ఉండాలని, రైతులు తమ సహకారం తప్పనిసరిగా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,ల్యాండ్ సర్వే ఏ డి కిషన్ ప్రసాద్,ధర్మపురి తహసీల్దార్ శ్రీనివాస్,రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భీమరాజుపల్లిలో అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** గొల్లపల్లి మండలంలోని భీమరాజుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ బొమ్మన కుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి.ఉదయం నుంచే ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. స్వామివారి విగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. గ్రామ నడిబొడ్డున కొలువై ఉన్న బొడ్రాయి వద్ద కూడా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు కలిసి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. లోకకళ్యాణార్థం నిర్వహించిన హోమ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.పూజా కార్యక్రమాల



అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించేందుకు భీమరాజుపల్లితో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొమ్మన కుమార్‌తో పాటు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కందుకూరి రమాదేవి, గ్రామ సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారి, ఉపసర్పంచ్ బొమ్మన రాజమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# వికలాంగులకు బ్యాటరీ సైకిళ్ల పంపిణీ

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని రంగధామినిపల్లి గ్రామానికి చెందిన పెద్దూరి రాజేశం, పోతర వేణి మల్లయ్య లకు గ్రామ సర్పంచ్ జెల్లా అఖిల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్యాటరీ సైకిళ్ల పంపిణీ చేశారు.వారు వికలాంగులు కావడంతో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు సైకిళ్ల మంజూరు కోసం విన్నవించారు .మంత్రి ఆదేశాల మేరకు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వారికి బ్యాటరీ సైకిళ్లను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్,



పంచాయతీ కార్యదర్శి బానోతు స్రవంతి, వార్డు సభ్యులు కాంచెట్టి తిరుపతి, వేములవాడ లాస్య, శ్రీనివాస్, నడిమెట్ల లక్ష్మి గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దూరి శంకరయ్య, ఎనగందుల రాము, నేరెళ్ల మల్లేశం, దుంబల కృష్ణ కౌశిక్, వేములవాడ మహేందర్, నడిమెట్ల ప్రమోద్, జెల్లా దేశపతి తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఎండపల్లి,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా,ఎండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి వెల్గటూర్,ఎండపల్లి మండలాల్లోని చర్లపల్లి, గుల్లకోట,కొండాపూర్, ఎండపల్లి, రాజారాం పల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ ఇంచార్జ్ చైర్మన్ తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఏ గ్రేడ్ రకానికి రూ. 2389 సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డి టి అనిల్ కుమార్, ఏబీఎన్ తులసి మాత,ఏ వో కతుల్ల మహేష్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,తాటిపర్తి శైలేందర్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,మద్దుల గోపాల్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు ,గొల్లపల్లి మల్లేశం గౌడ్,లావణ్య, మారం సునీత,కందికట్ల అమృత, బాలుషాని శారద, ప్రవీణ్,సంగ రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నలే రాజులు

ప్రభుత్వ విప్ విజయ రమణారావు

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలం ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం, కొలనూరు, నాంసానిపల్లి, ఓదెల,జీలకుంట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. వేసంగి పంటను కొనుగోలు చేసి బాయిల్డ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఢిల్లీకి వెళ్లి సంబంధిత కేంద్ర మంత్రికి విన్నవించడం జరిగింది అన్నారు. రైస్ మిల్లులను అప్రమత్తం చేస్తున్నామన్నారు వరి పంటకు మద్దతు ధర చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కటింగ్ పేరుతో రైతులను నిలువు దోపిడి చేశారని అలాంటివి ఏవి లేకుండా నేడు ఐదు పసళ్ళు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేశామని తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి 15శాతంతేమ శాతం, మొక్కలకు 14శాతం మ్యాచర్ వచ్చేలా చూడాలని కోరారు. సంబంధిత జిల్లా



కలెక్టర్ వ్యవసాయ సింగల్ విండో తదితర అధికారులు అందుబాటులో ఉన్నారని రైతులు ఎవరు ఆధైర్యపడ వద్దన్నారు ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్లు ఆళ్ల సుమన్ రెడ్డి, గోపు నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, సర్పంచులు పిట్టల రవికుమార్, కొప్పుల పద్మరవి, రవి, గ్యారవేణి విజయ నాగరాజు, పల్లె కనకయ్య, గంగిశెట్టి ప్రభాకర్, కనికిరెడ్డి సతీష్, రంగు మల్లేష్ గౌడ్,రాగిడి మంగ శ్రీనివాస్, మార్చి ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు నాయకులు సామ డిల్లి శంకర్, బైరి రవి, బోడకుంట శంకర్,చింథిరెడ్డి విజేందర్ రెడ్డి,మినుగు సంతోష్ రాచర్ల రాకేష్ బుద్దే రవి,దొమ్మటి సదానందం ఇందుర్తి శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి ఆధ్వర్యంలో బుగ్గారం, సిరికొండ, మద్దునూర్ గ్రామాలలో శుక్రవారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్ మరియు సర్పంచ్ లు నక్క రాజవ్వ రాజయ్య ,పంచిత ధర్మారాజు, గాలిపెల్లి భారతి మహేష్ లతో కలిసి ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ రైతులు 17 శాతం తేమ, నాణ్యత ప్రమాణాల తో ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర ఏ గ్రేడ్ 2389 క్వింటాలు కి, సాధారణ రకం 2369 క్వింటా లుకి పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్య క్షులు సంగ నర్సింలు డైరెక్టర్ లు తాండ్ర అశోక్ రావు, గంధం రాజయ్య, మండల పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, ఉపాధ్యకులు నగునూరి నర్సగౌడ్, ఉప సర్పంచ్ లు జంగ లావణ్య శ్రీనివాస్,గజ్జెల విజయ్, నక్క సునీల్ మరియు తహసిల్దార్ భూమేశ్వర్, మండల వ్యవసాయ అధికారి అక్షిత , మూడు గ్రామాల రైతులు, నాయకులు, సహకార సంఘం సీఈవో అయ్యోరీ రాజేష్ తరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా మొబైల్ కూల్ వాటర్ సరఫరా

వినియోగదారుల వద్దకు చల్లటి నీరు.

**ధర్మపురి,ప్రభాతవార్త.** సాధారణంగా వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఆర్డర్ పై కూల్ వాటర్ క్యాన్లను సరఫరా చేయడం లేదా వినియోగదారులే నేరుగా వాటర్ ప్లాంట్ వద్దకు వస్తె కూల్ వాటర్ ను విక్రయించడం జరుగుతుంది.కాగా చిరు వ్యాపా రులు, ఒంటరి మహిళలు వాటర్ ప్లాంట్ వద్దకు వచ్చి నీటిని తీసుకె





ళ్లడంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమ నించిన ఓ వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు వినూత్నంగా మొబైల్ ప్యూరిఫైడ్ కూల్ వాటర్ ను ప్రారంభించి,తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తక్కువ ధరకే చల్లటి నీటిని వినియోగదారుల వద్దకు వెళ్లి పంపిణీ చేస్తున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురికి చెందిన కనుకుల స్వామి కొన్ని సంవత్సరాల నుండి వాటర్ ప్లాంట్ ను నిర్వహిస్తూ,జీవనం సాగిస్తున్నాడు.వేసవి కాలంలో కూల్ వాటర్ కోసం పండ్ల వ్యాపారులు,ఒంటరి మహిళలు,వికలాంగులు తమ వాటర్ ప్లాంట్ వద్దకు వచ్చి క్యాన్లను తీసుకెళ్తుండగా వారి సమస్యలను స్వామి గమనించాడు.దాంతో ఇటీవల తన వాటర్ ప్లాంట్ వద్ద వాటర్ కోల్డ్ స్టోరేజ్‌ను ఏర్పాటు చేశాడు. స్టోరేజ్ లో కూల్ అయిన నీటిని వినియోగ దారుల వద్దకు వెళ్లి పంపిణీ చేసేందుకు రెండు మంచినీటి ట్యాంకర్లను కొనుగోలు చేసి,వాటిని టాటా ఏసీ లో అమర్చి వినియోగదారుల వద్దకు వెళ్లి నీటిని పంపిణీ చేస్తున్నాడు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తను చేస్తున్న వృత్తిలో సమాజానికి కొంత సేవ చేయాలని ఉద్దేశంతో మార్కెట్ ధర కంటే రూ.10 తక్కువతో నేరుగా వినియోగదారులకు అందిస్తున్నాడు. మార్గమధ్యలో కొందరు వ్యక్తులు చిన్న బాటిళ్లలో ఉచితంగానే నీరు నింపుకుంటున్నారు. ఏదేమైనా ఎండలు మండుతున్న వేసవిలో తక్కువ ధరకే వినియోగదారుల వద్దకు వెళ్లి ప్యూరిఫైడ్ కూల్ వాటర్ ను పంపిణీ చేయడంతో సదరు వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## చేసే వృత్తిలో కూడా సేవ చేయవచ్చు

వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు స్వామి



మనం చేస్తున్న ఏ వృత్తిలోనైనా ఉపాధి పొందడంతో పాటు ప్రజలకు కొంత సేవ చేసే అవకాశం ఉంటుంది. మంచినీటి వినియోగదారుల విషయంలో తనవంతుగా వారికి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మొబైల్ ప్యూరిఫైడ్ వాటర్‌ను ప్రారంభించాను. మార్కెట్ కంటే తక్కువ ధరకు చల్లటి నీటిని వినియోగదారుల వద్దకు వెళ్లి అందిస్తున్నాను.

# అబద్ధాలతో ప్రజలను నమ్మించాలని బీ.ఆర్.ఎస్ కుట్ర

◆ కాళేశ్వరం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్, హరీష్ రావుల ప్రెస్ మీట్‌లు

◆ బీజేపీతో లోపాయికారి ఒప్పందం వల్లే సీబీఐ విచారణ బయటకు రాకుండా అడ్డుకుంటున్నారు

◆ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ వైఫల్యాలను, తమ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బీ.ఆర్.ఎస్ నేతలు అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మండిపడ్డారు. శుక్రవారం పెద్ద కల్వల లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు ఒక్కో క్వింటాలుకు 10 నుంచి 15 కిలోల తరుగు పేరుతో రైతులు కష్టపడి శ్రమించిన పంటను వారి కష్టాన్ని ఆసరాగా చేసుకుని బీఆర్ఎస్ నాయకులు కోట్లల్లో లబ్ది పొందారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులు పండించిన సన్న వడ్ల పంటకు ఐదువందల రూపాయల బోనస్ గిట్టు బాటు ధర ఇవ్వాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతకర మైన నిర్ణయం తీసుకున్నారని, దీని ద్వారా రైతులకు 88 కోట్ల రూపాయలు బోనస్ రూపంలో చెల్లించామని ఎమ్మెల్యే విజయరమణ రామారావు పేర్కొన్నారు. కాళేశ్వరంపై హైకోర్టు క్లీన్ చీట్ ఇచ్చిందని కేటీఆర్, హరీష్ రావు ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ హైకోర్టు కేవలం వారిని అరెస్ట్ చేయవద్దని మాత్రమే చెప్పిందని, కమిషన్ విచారణను ఎక్కడా తప్పు పట్టలేదని స్పష్టం చేశారు. ఒక్క పిల్లరు కుంగితే అది కుంగిపోయినట్టు కాదా? అని ప్రశ్నిస్తూ, బీఆరఎస్ నేతల బాధ్యతారాహిత్యాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై సీబీఐ ఎంక్వైరీకి ఆదేశించడంతో భయపడిపోయిన బీ.ఆర్.ఎస్, బీజేపీతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని విచారణ వివరాలు బయటకు రాకుండా చేస్తోందని ఆరోపించారు. కాళేశ్వరంలో మూడు బ్యారేజీలు డ్యామేజ్ అయ్యాయని, వాటిపై న్యాయనిపుణులతో చర్చిస్తామని, అవసరమైతే కేంద్ర మంత్రిని, సీబీఐ డైరెక్టర్‌ను కలుస్తామని తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వారు కాళేశ్వరంలో నీటిని నిల్వ చేయడం ప్రమాదకరమని చెప్పినా బీ.ఆర్.ఎస్ నేతలు అబద్ధాలను నమ్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరంపై రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని, కేటీఆర్ సోయి లేకుండా బాంబు పెట్టి కూల్చారని మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరంపై రిటైర్డ్ జడ్జితో కమిటీ వేసి అధ్యయనం చేశామని, అయినా బీఆరఎస్ నేతలు ఏమీ జరగలేదని అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయనిపుణులతో చర్చించి కాళేశ్వరం బ్యారేజీల భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటారని, బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. జగిత్యాలలో జరిగిన బహిరంగ సభలో కేసీఆర్ రైతులకు కరెంట్ రావడం లేదని అబద్ధాలు ఆడుతున్నారని, రైతులు అన్నీ గమనిస్తున్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల పేరుతో రాజకీయ డ్రామాలాడుతోందని ప్రధాని మోదీ పార్లమెంట్ సాక్షిగా మహిళా బిల్లుపై అబద్ధాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. 2026లో జనగణన, 2030 వరకు డీలిమిటేషన్ అంటూ సాకులు వెతుకుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అందకుండా బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, అలాగే ప్రియాంక గాంధీ గతంలోనే మహిళా బిల్లుకు మద్దతు తెలిపిందని, మహిళల పట్ల కాంగ్రెస్‌కు గౌరవం ఉందని, కానీ బీజేపీ కేవలం ఎన్నికల లబ్ధి కోసమే స్టంట్లు వేస్తోందని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి, సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ జెడ్పిటిసి బండారి రామ్మూర్తి, కౌన్సిలర్స్ గుజ్జుల కుమార్, ములుగూరి కమల్, పెగడ రమేష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలి

## -బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

రాయికల్ ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్నీ ఆదుకోవాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.రాయికల్ పట్టణంలో మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పత్రిక సమావేశం నిర్వహించారుజీవన్ రెడ్డి మాట్లాడుతూ...ఉద్యమ నేత బిసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ జగిత్యాల బహిరంగ సభ సమావేశంలో టిఆర్ఎస్ శ్రేణుల , కెసిఆర్అభిమానులు నా సహచరులు రైతులు దళిత బలహీన వర్గాల వారు తరలి రావడం శుభ పరిణామంగా పరిగణిస్తున్నాం గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి రైతుబంధు పథకాన్ని ప్రవేశపెడితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తె 15000 ఇస్తామని ఇప్పుడు రెండో ఎకరాలకే పరిమితం చేశారు కెసిఆర్ గారు జగిత్యాల లో సభ పెడితే ముఖ్యమంత్రి మేడిగడ్డ వద్ద సభ నిర్వహింపజేసి రెండెకరాల వారికి రైతుబంధు ప్రకటించారు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేయడం లేదు 25 క్వింటాళ్ల లిమిట్ వల్ల మద్దతు ధర 2400 ఉంటే బయట అమ్ముకుంటే 1800 ఇస్తున్నారు అంటే క్వింటాలకు 600 చొప్పున ఎకరానా 6000 రూపాయలు రైతులు నష్టపోతున్నారు రైతు భరోసా ఇచ్చిన 6 వేల రూపాయలు అటే వెళ్ళిపోతున్నాయి పోర్టల్ లో నమోదు కాని వ్యక్తి పూర్తిగా పోతున్నాయి రుణమాఫీ ఆశించిన స్థాయిలో జరగలేదు రైతు భరోసా కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైంది వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేవలం రిబ్బన్ కటింగ్ కు మాత్రమే సరిపోతున్నది ఎరువుల కొరకు కొత్తగా యాప్ తీసుకొచ్చినారు కావాలంటే ఫోన్ ఉండాలి యూరియా అనేది కేవలం వ్యవసాయానికి ఉపయోగిం చుకునేది తప్ప ఇతర ఇతర ఉపయోగాలకు ఉపయోగించుకునేది కాదు ఎందుకింత ఆంక్షలు పెడుతున్నారో అర్థం కావడం లేదు ఫ్యాక్స్ కాల పరిమితి ముగిసి సంవత్సర కాలం గడుస్తుంది రైతాంగానికి సంబంధించి దాన్యం సేకరణ కానీ ఎరువుల పంపిణీ కానీ ఇవన్నీ పర్యవేక్షించేది ఫ్యాక్స్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 40శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అన్నాం కెసిఆర్ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి పారదర్శకంగా 100శాతం ఫలితం ఇచ్చే విధంగా గణాంకాలు చేపట్టబడ్డాయి సమగ్ర కుటుంబ సర్వేలో బలహీనవర్గాలు 51శాతం ఉండే అది ఈరోజు 46 శాతం పరిమితమైంది ఈ 5 శాతం ఎక్కడికి పో యింది సమాజంలో జనాభా సమాంతరంగా పెరుగుదల ఉంటది మరి బలహీన వర్గాల వరకు వచ్చేసరికి ఎలా తగ్గింది ఇదేనా కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు చేకూర్చే ప్రయోజనం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు దోబూచులాడుతున్నాయి ఆనాడు కేసీఆర్ గొర్ల కాపరులకు గొర్ల పంపిణీ చేశారు ముదిరాజ్ గంగపుత్ర లో మత్స్య సంపదపై ఆధారపడి పని చేసేవారు అప్పుడు కేసీఆర్ చేప పిల్లల పంపిణీ చేసేవారు కనుమరుగు అయ్యింది 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకపోవడం మీ వైఫల్యం అయితే కారణం ఎవరిమీద నెట్టిన ఈ 5 శాతం తరుగుదలకు రేవంత్ రెడ్డి బాధ్యుడు సొసైటీ ఎన్నికలకు వచ్చేసరికి నామి నేట్ చేస్తానని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నది అంటే మళ్లీ నీ కాంగ్రెస్ తాబేదారులు అనుచరవర్గంకు పట్టంకట్టే ప్రయత్నం చేస్తున్నావుమార్కెట్ కమిటీ నీ అనుచరవర్గంకు పట్టేం కడుతున్నావు కనీసం సొసైటీ అయిన పారదర్శకంగా ఎన్నికల ద్వారా ఎంపిక కాబడినట్టయితే ఎంపికైన ప్రతినిధులు జవాబు దారిగా ఉంటారన్నారు.ఈ సమావేశంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర డీజీపీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం అనుబంధ ఆలమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. డీజీపీ ఆలయ వసతి గృహానికి చేరుకున్న సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆలయంలోకి ప్రవేశించిన ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వాచకంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భీమేశ్వర స్వామివారిని డీజీపీ శివధర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో అర్చకులు, వేద పండితులు తీర్థ ప్రసాదం అందజేసి, ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర శర్మ స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదం, చిత్ర పటాన్ని డీజీపీకి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బిగితే, వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, ఆలయ ఏఈఓ జి.అశోక్ కుమార్ తదితరులున్నారు.

# ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి

## -ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రభుత్వం గౌడవలు కులస్తుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్డు మొతెప్ ఎల్లమ్మ ఆలయం గౌడ సంఘం దగ్గర జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణానికి చెందిన కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల ను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈదులు, తాళ్లు ఎక్కి కల్లు గీసే గౌడ సోదరుల కోసం ఖకాటమయ్య రక్షఖ కిట్లను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్అందించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గౌడ సోదరులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో చాలాసార్లు ప్రమాదాల బారిన పడి గీత కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రమాదాల నివారణకు కాటమయ్య కిట్లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత,జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డా.చంద్ర శేఖర్ గౌడ్,సర్పంచ్ మహేష్,సి ఐ సర్వేశ్వర రావ్,పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్,గౌడ సంఘం సభ్యులు,,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిసెంట్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:** మండలం లోని, ఇప్పలపల్లి గ్రామంలో ఉన్న క్రిసెంట్ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం నిర్వహించారువేడుకలకు ముఖ్య అతిథులుగా క్రిసెంట్ విద్యాసంస్థల చైర్మన్ సయ్యద్ వజహాతుల్లా అయాజ్ మేనేజింగ్ డైరెక్టర్ జమిరొద్దీన్ హాజరై విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలలోనే కాకుండా మంచి వ్యక్తిత్వ వికాసం, సామాజిక విలువలు, నైతిక గుణాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. కృషి, క్రమశిక్షణ, నిబద్ధత, నైతికత కలిసినపుడే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు.వేడుకల్లో భాగంగా చిన్నారులు ప్రత్యేక గ్రాడ్యుయేషన్ దుస్తుల్లో చేసిన ఆకర్షణీయ ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయివారి ఆత్మవిశ్వాసం, ఉత్సాహం, ఆనందం ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి.విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి జాఫర్, వైస్ ప్రిన్సిపాల్, ఇన్‌చార్జ్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రాజెక్టును ముట్టుకున్న కాంగ్రెస్ కాటికే

కాళ్వాశ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాళేశ్వరం ప్రాజెక్టును ముట్టుకున్న కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికలలో ప్రజల కంటి కనపడకుండా కాటికి పోతుందనిఫార్మర్ ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి అన్నారు మండలంలోని గంగారం గ్రామంలో శుక్రవారం ఈద శంకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక పద్మ వ్యూహం లాంటిదని ఆ ప్రాజెక్టు స్వరూపం మాట్లాడే కాంగ్రెస్ నాయకులకు మంత్రులకు తెలుసా అన్నారు. కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చి తెలంగాణను సస్యశ్యామల చేసేందుకు కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కడితే మేడి గడ్డలో మూడు పిల్లర్స్ కుంగితే కాళేశ్వరం ప్రాజెక్టు కృంగిపోయిందని లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న తీరు విడ్డూరంగా ఉంది అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం 94,413 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టు ప్రణాళికకు బిఆర్ఎస్ ప్రభుత్వం 73వేల కోట్లే ఖర్చు చేసిందని లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని కాంగ్రెస్ నాయకులను ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ప్రజల్లో ఉన్న మంచి పేరును మసక చేసేందుకు కాంగ్రెస్ నాయకులు ఎన్ని పన్నాగాలు పండిన ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విమర్శ మొదలైంది అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బ్యారేజీలు మేడిగడ్డ 86 పిల్లర్లు, సుందిళ్ల 74, అన్నారం 64 పిల్లర్లతో నిర్మిస్తే మేడిగడ్డలో మూడు పిల్లర్స్ కుంగితే ప్రాజెక్టు కుప్పకూలినట్లు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అన్నారు. మూడు బ్యారేజీలతో 21 బాహుబలి పంప్ హౌస్ లతో రెండు టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసే సామర్థంతో 19 సబ్ స్టేషన్లను కూడా నిర్మించడం జరిగింది అన్నారు. ఈ ప్రాజెక్టుకు 141 టీఎంసీల రిజర్వాయర్ ఉంది అన్నారు. ఈ ప్రాజెక్టుకు 17 రిజర్వాయర్లు అందులో 15 పెద్దవి రెండు చిన్నవి అన్నారు. 203 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ లో టర్నల్ ప్రయాణిస్తాయి అన్నారు. 1531 గ్రావిట్స్ కెనాల్ లింకు చేయడంతో పాటు 98 పేషర్ మెన్స్ ఉంటాయి అన్నారు. 530 మీటర్ల ఎత్తుతో మల్లన్న సాగర్ వరకు ఈ వాటర్ పోతుంది అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాంగ్రెస్ నాయకులు కృంగిందంటూ కాళేశ్వరం నుంచి వచ్చే నీరు కొండ పోచమ్మ రిజర్వాయర్ రాగా హైదరాబాదుకు పైపులైను ఎలా వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మేడి గడ్డలో 16 టీఎంసీల నీరు నిలువ ఉంటదని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు కాళేశ్వరం ప్రాజెక్టు స్వరూపం తెలియక తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు రాష్ట్ర మంత్రులు నాతో ప్రాజెక్టుకు వస్తే ప్రాజెక్టు గురించి వివరిస్తూ మీడియా ఆధ్వర్యంలో వివరించడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు 90 లక్షల ఎకరాలకు రీ డిజైన్ చేయడం జరిగిందని మహబూబ్నగర్ నల్గొండ జిల్లాలో కూడా ఈ నీరు పారుతుంది అన్నారు. పిల్లర్లకు కేవలం నాలుగు వేల కోట్లతో మరమ్మత్తులు చేపట్టవలసి ఉన్న ఈ కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా కుంగినట్లు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ బైరం రమేష్, సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఉచిత వడదెబ్బ నివారణ హోమియోపతి చుక్కల మందు పంపిణి

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి రామగుండం ఎస్ఎంఎస్ ప్లాంట్ ఉద్యోగులకు వేసవి జాగ్రత్తలు వివరిస్తూ, వడదెబ్బ నివారణకు హోమియోపతి చుక్కల మందును సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. శుక్రవారం ప్లాంట్ ఆవరణలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఉపరితల గనిలో ఎండలో బ్లాస్టింగ్ కోసం డ్రిల్డ్ హోల్స్ లో మందు నింపే పనులు చేసే కార్మికులు తీవ్ర ఎండకు వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్లాంట్ లో పనిచేసే సుమారు 90 మంది కాంట్రాక్టు, శాశ్వత ఉద్యోగులకు హోమియో చుక్కల మందు వేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి, గౌరవ సలహాదారు నూక రమేష్, ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజర్ శరవరన్, కొలిపాక సారయ్య, ప్లాంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# గోదావరిఖని ఆసుపత్రిలో ఆపరేషన్లు పెంచాలి

ఐసీయూ, క్రిటికల్ కేర్‌లో సర్జరీలు ప్రారంభించాలి

సిబ్బంది కొరతపై కలెక్టర్ ఆందోళన

తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశాలు

సేవల మెరుగుదలపై సమీక్ష

గోదావరిఖని ,ప్రభాతవార్త:



గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో ఆపరేషన్ల సంఖ్యను గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి పనితీరుపై శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సర్జరీల సంఖ్య తక్కువగా ఉందని గమనించామని తెలిపారు. అందువల్ల ఆపరేషన్ థియేటర్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి మరిన్ని శస్త్రచికిత్సలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా క్రిటికల్ కేర్ యూనిట్, ఐసీయూ విభాగాల్లో కూడా అవసరమైన సర్జరీలు ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని సమావేశంలో ప్రస్తావనకు రావడంతో, అవసరమైన డాక్టర్లు, సిబ్బందిని నియమించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. అందుబాటులో ఉన్న సిబ్బంది తమ విధులను సమర్థంగా నిర్వర్తించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. రోగులకు సమయానుకూలంగా చికిత్స అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ఆసుపత్రి సేవల నాణ్యతను పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్, డీసీహెచ్ఎస్ శ్రీధర్, హెచ్ఓడీ డాక్టర్ మంజూష, వైద్యులు అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్వయంపాలనకు పునాది పంచాయతీరాజ్ వ్యవస్థ

ఏం.పీ.ఓ సమ్మిరెడ్డి

రామగిరి ప్రభాతవార్త:

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామీణ స్వయంపాలనకు పునాది అయిన పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను మనం మరోసారి స్మరించుకోవాలని రామగిరి ఎంపీఓ మూల సమ్మిరెడ్డి, అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఆయన హాజరై గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు తో కలిసి గ్రామసభ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆవరణలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గ్రామ సభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులందరూ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, శుభ్రమైన గ్రామం, ఆరోగ్యకరమైన గ్రామం లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో స్థానిక సంస్థలతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరమన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామాలలో శుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటడం, అవగాహన సదస్సులు నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, రేండ్ల శారద కుమారస్వామి మంతెన చంటి, కొండవేన దివ్య సుధాకర్, చిందం మహేష్, కొండ మంజుల శ్రీనివాస్, ఇల్లందుల సంజీవ్, పుల్లెల భాగ్య లక్ష్మి కొమురయ్య, వనం రామచంద్రరావు, సుంకర మహేందర్, కన్నూరి రవీందర్, ఉప సర్పంచ్ భాద్రపు. ప్రవల్లిక పాల్గొన్నారు.




# పట్టణ అభివృద్ధికి సహకరించాలి

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

బ్లెచింగ్ పౌడర్ ఉపయోగించాలి

మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు శుక్రవారము రోజున జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ అధ్యక్షురాలు శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ గారి అధ్యక్షతన అధ్యక్షతన ఏప్రిల్2026 మాసము కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినదిఇట్టి సమావేశములో చైర్ పర్సన్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణములో రాబోవు వర్ష కాలము దృష్ట్యా పట్టణ పారిశుద్యమునకు ప్రాధాన్యత ఇస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, కెమికల్స్, ఫాగింగ్ మెషిన్స్, బ్యాక్ హో లోడర్, బ్యాటరి స్ప్రే మిషన్స్, వేహికిల్ మోంటెడ్ ఫగ్గింగ్ మిషన్లు మొదలగు వాటి కొనుగోలు నిమిత్తం 0.90 కోట్లు నిధులు, అలాగే బక్రీద్ పండుగ సందర్భముగా ఆహ్లాదబరిత వాతవరణములో పండుగ జరుపుకోవడమే ప్రదానముగా పురపాలక సంఘ ఆద్వర్యములో ప్రత్యేక ఏర్పాట్లకుగాను నిధులు 0.06 కోట్లు, జంక్షన్ ఫౌంటెన్ మరమత్తులు, రోటరీ పార్క్ లో ఫౌంటేన్, పార్కు అభివృద్ధి మొదలగు పనులకు నిధులు 0.19 కోట్లు, ప్రస్తుత వేసవి కాలము దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా లీకేజిలను త్వరితగతిన అరికట్టుటకుగాను నిధులు, పారిశుధ్య వాహనములకు మైక్స్ ఏర్పాటు, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ, లీకేజిలను రిపేర్ చేయుట మొదలగు పనులను కౌన్సిల్ యందు ఆమోదించడం జరిగినదని తెలిపారు. ఇట్టి సమావేశములో (25) అజెండా అంశములు ప్రవేశ పెట్టగా కౌన్సిల్ ఆమోదము తెలిపినది. పలువురు గౌరవ సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకరాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించడము జరిగినది. ఇట్టి సమావేశములో గౌరవ వైస్ చేర్మెన్ జీనత్ పర్వీన్ మునిరోద్దిన్, గౌరవ కౌన్సిల్ సభ్యులు, మునిసిపల్ కమీషనర్ హెచ్ఎం స్పందన, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు అనిల్, లక్షి ్మ, టి.పి.ఓ. శ్రీనివాస్, టి.పి.ఎస్. అశోక్, జె.ఏ.ఓ. గణేష్ మునిసిపల్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోఆప్షన్ విజేతలకు అడువాల జ్యోతి లక్ష్మణ్ సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల మున్సిపాలిటీలో జరిగిన కోఆప్షన్ ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులను మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష ్మణ్ సన్మానిం చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కోఆప్షన్ సభ్యులు వీరబత్తిని పద్మజ, గట్టు సతీష్, అబ్దుల్ ఖాదర్ ముజ్జుహిథా (బుజ్జి) గారిని అభినందిస్తూ, వారి భవిష్యత్ సేవలు ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షి ం చారు. మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా అందరూ కలిసి పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు మద్దతుదారులు పాల్గొని నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.